అనుబంధము

REGISTERED No. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 27 } మద్రాసు 11-8-40 ఆదివారము MADRAS, SUNDAY AUGUST 11, 1940 { No. 127

కాంగ్రెసు
వర్కింగుకమిటీ
అవసర సమావేశం

జపానుకు
ఫ్రెంచి ప్రభుత్వం
లొంగే సూచనలు

ఆసియాలో జపాను ఆధిపత్యము

జపాను కృతనిశ్చయమునుగురించి
విదేశాంగమంత్రి ప్రకటన

ఇండో చైనానుగురించి పరాసుప్రభుత్వం లొంగిపోవు సూచనలు

చైనా ప్రతిఘటన నిశ్చయము

టోకియో, ఆగస్టు 10:—

"అంతర్జాతీయపరిస్థితులు ఇపుడు చాల క్లిష్టముగ నున్నవి. ఏక్షణమున కేమిసంభవించునో దెలియకుండునున్నది. ఏక్షణమున ఎట్టిసంఘటన సంభవించినను సంభవింపవచ్చును."

జపాను విదేశాంగమంత్రియగు మట్సు ఓకా గారు నేడు పత్రికావిలేఖరులతో సంభాషించుచు పైవిధముగ నుడివిరి.

"ఈపరిస్థితులనుఎదుర్కొనుటకుగాను, జపాను రాజకీయదేశీతిమును నూతన రాజకీయసిద్ధాంతముల ననుసరించి పునర్నిర్మాణ మొనర్పవలసియున్నది. జపాను సైనికరక్షణసన్నాహముల బలపరుపవలసియున్నది. ఆసియాఖండమున సర్వసంపత్కరమగు సమష్టిసంబంధముల నెలకొల్పుటకు జపాను ఏర్పరుచుకొనిన కార్యవిధానమును త్వరముగ కొనసాగించుకొనవలసియున్నది. ఈ విధానమున జపానుయొక్క సిద్ధాంతములతోడను, అభిప్రాయములతోడను ఏకీభవించునట్టి విదేశీయ ప్రభుత్వము లన్నిటితోడను గూడ సహకార మొనర్పుటకు జపాను సిద్ధముగ నున్నది" అని మట్సు ఓకాగారు పల్కిరి.

వారింకను మాటలాడుచు, చైనాయందలి చంకింగుప్రభుత్వము చరమదశను సమీపించినదనియు ఎక్కువకాలము నిరోధింపజాల దనియు నుడువుచు, చాంగ్‌కైషేకునేజాని, ఇంతవరకు ఇండో-చైనానుండియు, బర్మారోడ్డుమీదుగను వచ్చుచున్న ఆయుధసహాయమువలననే ఇంత కాలము పోరాడగలిగెనని సూచించిరి. ఆహార్గములగుండ ఆయుధసహాయ మిపుడు నిలిపివేయబడెనని. "ఫ్రాంసు క్రమక్రమముగా జపాను వారు దెలిపినకోర్కెలు ఎంత సరళమైనవో, న్యాయమైనవో గుర్తించి వానిని సంతృప్తిపరచుట కంగీకరింపనున్నాడ"ని మట్సు ఓకాగారు తెలియజేసిరి.

జపాను కోర్కెలను ఫ్రాంసు అంగీకరిస్తుంది

లండను, ఆగస్టు 10:—

ఇండో చైనాను గురించి జపాను దెలిపిన కోర్కెలను పెటెను (ఫ్రాంసు) ప్రభుత్వం కొంత రోజులలోనే అంగీకరింపనున్నదని డెయిలీ హెరాల్డు పత్రికయొక్క రాజకీయ విలేఖరి వ్రాయుచున్నాడు.

ఇండో చైనాలో తమ సైన్యముల నిలుపుకొనుటకును, విమానాశ్రయముల నేర్పరుచుకొనుటకును, నౌకా కేంద్రములనెలకొల్పుకొనుటకును, ఇండో చైనా నుండా తమ సైన్యములను, యూనాన్ (చైనా) రాష్ట్రముపైకి దండెత్తిపోవుటకు రహదారి ఏర్పరుచుకొనుటకును అవసరమగు సౌకర్యముల నొసగవలసినదని జపాను, ఫ్రాంసుకు దెలిపిన మరకులలో ముఖ్యమైనవి

మొదట ఇండోచైనాను సైనికబలంతో ఆక్రమించుటకును, తరువాత క్రమముగా ఇండోచైనా నంతను పూర్తిగా లాగుకొనుటకు మార్గమును చదను చేసుకొనుటకును, ఇది జపానువారు కోరిన యెత్తు అనుటకు ఏమాత్రమును సంశయము లేదని పై విలేఖరి దెలుపుచున్నాడు.

ఇంతవరకు జపాను ప్రభుత్వంవారు అధికార రీత్యా, ఫ్రాంసుకు ఏవిధమగు "తుది సందేశ"మును పంపలేదు. కాని ఫ్రెంచివారు ఈ కోర్కెలను అంగీకరిస్తేనే తప్ప బలము నుపయోగింపవలసి వస్తుందని అనధికార రీత్యా నూచించియున్నారు.

జపాను కోర్కెలను అంగీకరింపవలసినదనీ, అందులోనూ త్వరగా అంగీకరింపవలసినదనీ, ఇంటలీ, జర్మనీ ప్రభుత్వాలు, పెటెను ప్రభుత్వమునకు పలహాచేస్తాయని అనుకుంటున్నారు.

నిషిహారాగారు
ఇండోచైనా గవర్నరును హెచ్చరిస్తాడు

టోకియో, ఆగస్టు 10:—

ఇండోచైనామీదుగా మార్గల చాంగ్‌కైషేక్‌కు ఏవిధమగు ఆయుధసామగ్రి కూడ అందుబాటు కాకుండ నిషేధిస్తామని పరాసు ప్రభుత్వంవారు రాసిన వాగ్దానము పరిగ అమలు జరుగుచున్నదీ, లేదీ పరీక్షించుటకు జపాను ప్రభుత్వముచే ఇండోచైనాకు పంపబడిన జపాను ఇన్‌స్పెక్టరుగారు నిషిహారాగారు, లోకియోనుండి తిరుగు ప్రయాణమై అందుకొని నిన్నటి హైఫాంగ్‌కు తిరిగి వచ్చారు.

బ్రిటను సమస్త సహాయము చేయవలెను

అమెరికను అడ్మిరలు విజ్ఞప్తి

(రూటరు)

న్యూయార్కు, ఆగస్టు 10.—

1933 మొదలు 1937 వరకు నాకా విహారముల ప్రధానోద్యోగిగా నుండిన అడ్మిరలు డబ్ల్యు హెచ్. స్టాండ్లీగారు అమెరికా ప్రజలందరికీ రేడియోలో ప్రసంగిస్తూ, "మనకును జర్మనుకో పొగ్నికిని మధ్యనుండేది బ్రిటిషు నౌకాదళము మాత్రమే" అని చెప్పిరి. యుద్ధపైరేటు స్టీట్సుకు చెందిన, వయస్సుచెల్లిన డిస్టాయర్లను బ్రిటనుకు పంపించుకలసినదని అతడు గట్టిగా చెప్పెను. బ్రిటిషువారికి నావలు కావాలంటే మనము నావలు పంపవలెను. ఇంకా, ఇంకా సహాయము కావాలని బ్రిటిషువారు కోరవచ్చును. అదీ ఇవ్వండి ఏమాత్రం దాచుకొనకుండా, ఏమాత్రం పరిమితిలేకుండా మనకు సాధ్యమైనదంతా వారికి మనము ఇవ్వవలెను"

అమెరికా పురుషుల పూర్తి రిజిస్టరు తయారు చేసి, మనవాళ్ళని బానిసలు చేయుగోలేవానిని ఎదిరించడానికి 450 లక్షల అమెరికనులను దూకించవలసినదని స్టాండ్లీగారు గట్టిగా చెప్పిరి. "యుద్ధార్థంలో మనము యుద్ధస్థితిలోనుండగా, పరిమితమైన జవాబు స్థితియంతా మాట్లాడడం మానవలెను. పరిపూర్ణ రక్షణకు కావలసిన అన్ని చర్యలను తీసుకొనుటకు అధ్యక్షునికి అధికారం ఇవ్వాలి. అలా చేస్తే, ఎంతో గొప్ప సంగతి. అప్పుడు ఈ దయ్యం మనష్యులం కొంచెం ఆసరాలు. మన మిత్రులకు గ్రొత్త ఆశకలిగి, వారి సమష్టి ఎదురుపు సగర్వంగా రొమ్ము విరిచి, యెదుర్కొంటారు. మిమ్మల్నికొరకు ఎదురు చూచే మనపూర్వ మిత్రులకు కూడ ఆశ కలుగుతుంది. దేవుని దయవల్ల, వారికి విముక్తి తప్పక కలుగకలదు అని అడ్మిరల్ స్టాండ్లీ చెప్పెను.

ఇంతవరకును జపాను ఇన్‌స్పెక్టరేటువారును, ఇండోచైనా అధికారులకును జరుగుచున్న రాయబారముల ఫలితమును గురించి నిశ్చితక చేరగనే మేజరు జనరలు నిషిహారాగారు దానిని చూచుకొని, ఇండోచైనా గవర్నరు జనరలగు వైసు అడ్మిరలు డికూగారిని చూచి, రాయబారముల సత్వరముగ తేల్చవలసినదని కోరెదరని దెలియుచున్నది. (రూటరు)

జపాను ఇండోచైనాపై దాడిచేస్తే

చైనాసైన్యాలుకూడ ఇండోచైనాను ఆక్రమిస్తాయి

సాంగుహే, ఆగస్టు 10:—

జపాను సైన్యాలు ఇండోచైనామీదకు దండెత్తివెడితే, చైనాసైన్యాలు కూడా, సరిహద్దులదాటి ఇండోచైనాలో ప్రవేశించి ఆక్రమిస్తాయి. అని చుంకింగునందలి పత్రికలు ప్రకటించుచున్నవి

గత రెండురోజులలోను, సుశిక్షితులగు అయిదు డివిజనుల చైనాసైన్యములు, హీచో నుండి, యూనాన్, క్వాంగ్సీ రాష్ట్రములలో ఇండోచైనా పరిహద్దులకు పంపబడెనియు, వానితోబాటు, సాయుధ శకటములతో గూడిన సైన్యాలు గూడ పంపబడెనని యును దెలుపబడెను.

చైనానువద్ద జపానుసైన్యాల కేంద్రీకరణము

లండను, ఆగస్టు 10:—

చాల జపాను యుద్ధనౌకలు, సైనికనౌకలు, హయినాన్ దీవివద్ద కేంద్రీకరింపబడియున్నాయని దెలియుచున్నది. జపాను సైన్యాలన్నీ కేంద్రీకరింపబడియుండి, చైనా ఉపేక్షించి యూరకుండజాలదని చాంగ్‌కైషేక్ నేడాని స్పష్టంగా హెచ్చరించినట్లు చుంకింగునుండి వచ్చినవార్తలు దెలుపుచున్నవి. (యూటరు)

ఉ॥ చైనానుండి బ్రిటిషు సైనిక నిర్గమనం

జపానును ప్రతిఘటించుటకా?

బ్రిటిషు రక్షిత ప్రాంత విభజనను గురించి చర్చలు

అమెరికా విధానమున మార్పుండదు

సాంగుహే, ఆగస్టు 10:—

సాంగుహే నుండి బ్రిటిషువారు తమ సైన్యాలను తర్లించుకొని పోవుచుండుటచే, వారు ఇంతవరకు ఆక్రమించియున్న ప్రాంతమును ఇకమీద ఏ విధంగా పంచుకోవలెను అనే విషయాన్ని చర్చించడానికోసం, సాంగుహే యందలి విదేశీయ సైనిక దళాధిపతులు కొలది రోజులలోనే సమావేశమయ్యెదరని తెలియుచున్నది.

బ్రిటిషు ప్రాంతమున ఏర్పాటులు గురించి పలువురు పలువిధములగ అనుకొనుచున్నారు. ఈ ప్రాంతమును జపానువారి క్రింద నుంచవలెనని లైర్కుపింపో పత్రిక వ్రాయుచున్నది. ఈ పత్రిక జపానువారిది. మధ్య చైనా యందలి జపాను సైనికాధికారుల అభిప్రాయముల దెలుపుచుండును. ప్రస్తుతం బ్రిటిషు సైన్యములు నిర్వహించు విధులను, ఇకమీద కొంతవరకు సంయుక్త రాష్ట్రసైన్యములకును, కొంతవరకు రష్యా సైనికదళమునకును అప్పగింప బడవచ్చును. అంతవరకు, బ్రిటిషు సైన్యములు యథాప్రకారముగ తమ విధుల నిర్వహించుచున్నవి.

(రూటరు.)

"అమెరికావిధానమున మార్పుండదు"

లండను, ఆగస్టు 10:—

సాంగుహేనుండియు, ఉత్తరచైనానుండియు తమ సైన్యములను ఉపసంహరించుకొనదలచిన విషయమును బ్రిటిషుప్రభుత్వమువారు కొన్ని రోజులు ముందుగనే, తమకు దెలియజేసిరని, సంయుక్తరాష్ట్రప్రభుత్వపు దేశీయాంగసహాయ కార్యదర్శి నేడు ప్రకటించెను. బ్రిటిషువారి నిర్ణయమువలన, చైనాయందలి సంయుక్తరాష్ట్ర సైన్యములస్థితియందుగాని, విధానమునందు గాని యేవిధమగుమార్పును గలుగదనియు, అమెరికను నౌకాసైన్యములు యథాపూర్వముగ సాంగుహేయందే యుండునని యు అతడు ప్రకటించెను. (రూటరు)

చైనా దిగ్బంధనం

మరికొన్ని రేవులకు నిషేధము

తైమాన్‌వద్ద జపానుసైన్యాలు దిగుట

టోకియో, ఆగస్టు 10:—

చైనా దిగ్బంధనమును ఇకను కఠిన తరము చేస్తూ—చైనా సముద్రములందున్న జపాను నౌకాదళాధికారియగు వైస్ అడ్మిరల్ షిమాడా గారు నేడొక ప్రకటన గావించారు. ఇది, సాంగుహేయందలి జపాను కౌన్సలు జనరలు ద్వారా, విదేశీయ రాయబారులకు, కట్టమ్ము అధికారులకు అందచేయబడినది. ఆ ప్రకటనయం దిటులు దెలుపబడెను:—"సైనిక అవ్యవకతలకు సంబంధించిన కారణములచే—జూలై 15 తేదీ నా ప్రకటనలలో దెలుపబడినటుల హాంగ్పో, సింధుశాఖ సియాంగ్సూ సింధుశాఖ, వెంచో, ఫూచో రేవులు, సాంటువా, లోయూన్ సింధు శాఖలతోబాటు ఈ క్రింది ప్రాంతాలలో గూడ వర్తక నౌకలు ప్రవేశింపరాదని ఇందుమూలముగా ప్రకటించడమైనది. ఈ నిషేధము ఆగస్టు 14 తేది రాత్రి 12 కొట్టు నుండి అమలులోనికి వచ్చును. క్రొత్తగా నిషేధింపబడిన ప్రాంతాలు:—హింగాం సింధుశాఖ, సింతాయి సింధుశాఖ, మిచోవూ, చువాచో, పెన్సూ రేవులు హైకోను, కెలే దీవికి మధ్యనున్న ప్రాంతములు, పిరమింతు, పాయింటు, సింగై పెనూ పాయింటులు.

హిట్లరు ప్రగల్భాలు

(రూటరు)

బెర్లిను, ఆగస్టు 10:—

జర్మనీ సన్నాహాన్ని గురించి బ్రిటనుకు హిట్లరు హెచ్చరిక చేసి, "బ్రిటిషు సామ్రాజ్యమంతా కూలునట్లుగా, బ్రిటనుబలము భగ్నమగునట్లు పూర్తిగా తుడిచివేయవలసిన కాలమిదే. బ్రిటను కడుపుమంటకు రుచి ఇప్పుడు ప్రతిదినం కొద్దిగా చూస్తున్నది" అని చెప్పినాడని వార్తాసంఘము తెలుపుచున్నది.

రాజసోదరుడు

లైసాను ఆఫీసరుగా నియమింపబడెను

లండను, ఆగస్టు 10:—

గ్లేస్టర్ రాజప్రభువు జనరలు హోదాక్వార్టర్సు సైన్యమునందు లైసను ఆఫీసరుగా (సైన్యానికి ప్రభుత్వాధికారులకు కత్తుకలిపే ఉద్యోగి) నియమింపబడిరి (రూటరు)

రుమేనియా రాజు బల్గేరియారాజును చూడవెళ్లుట

డొబ్రూజాసమస్య పరిష్కరించు యత్నము

హంగరీకి ప్రతిఘటనశక్తి రష్యాబెదరింపువల్ల కూలిపోవుట

రాజ్యభాగములను ఇచ్చివేయుటకు రుమేనియా సిద్ధపడుట

(రూటరు)

బుకారెస్టు, ఆగస్టు 10:—

రుమేనియారాజు కారోలుగారు శనివారం నాడు దేశములో ఎక్కడికో బుకారెస్టునుండి బయలుదేరి వెళ్లినారు. డొబ్రూజాగురించిన రుమేనియా-బల్గేరియా రాయబారములలో క్లిష్టస్థితిఏర్పడుటవల్ల బల్గేరియారాజైన బోరిస్ గారిని కారోలుగారు స్వయంగా చూచి మాట్లాడదలచియుండును. ఈ వారాంతమున రాజు లిద్దరును క్రేయోవాదగ్గర సమావేశము కావచ్చును. కారోలుగారికి, దేశంలోని వివిధ రాజకీయవర్గములకును వారములతరబడి జరిగిన సంభాషణల తర్వాత, రుమేనియా మరికొంత రాజ్యభాగమును ఇచ్చివేయుటకు సిద్ధపడియున్నది.

ఇంకా పరిష్కారంకుదరలేదు

డొబ్రూజాసమస్య పరిష్కారమైనదని గత 24 గంటలలో వ్యాపించినవార్తలు ఆకొలములో ప్రచురింపబడినవని అధికారబృందములవారంటున్నారు. ప్రాతిపదిక సంభాషణలు చక్కగా సాగుచున్నవి, త్వరగా పరిష్కారం కుదరగలదన్నట్లుండినను, ఇంతవరకు సమాధానంకుదరలేదు. ఆఖరుసమావేశ తేదీ నిర్ణయం కాలేదు.

రుమేనియా అంగీకరించిన సూత్రము

డొబ్రూజాలో ఉండే బల్గేరియను అల్పసంఖ్యాకులకు దానికొలతలియున్న బల్గేరియా భాగమునకును, ట్రాన్సిల్వేనియాలోని హంగేరియ భాగమునకును, దానిప్రక్కనున్న హంగరీరాజ్యభాగములోనికి మార్చు సూత్రము మాత్రమే రుమేనియాలో అంగీకరింపబడినది. వారిని వారిదేశంలో పరిపుచ్చుకొనుటకు ఎంత భూమి న్యాయంగా అవసరమో అది కూడ యివ్వడానికి రుమేనియా అంగీకరించింది గత వారం హంగరీలోకులవల్ల రుమేనియా రెండు గాచీలిపోవునట్లు కనబడినదిగాని అక్షిసురాజ్యముల ఆజ్ఞలు అనుల్లంఘనీయమైపోయినవి. హంగేరియులతో ఏవిధంగాకూడ సమాధానమాటలు మాట్లాడకూడదని మేమో వాయకత్వంక్రింద జరుగుచున్న యాసైపెడు ట్రాన్సిల్వేనియా ఉద్యమము ఎప్పటివలెనే మొండిపట్టుదలతో ఉన్నప్పటికినీ, వారు సాత్వికనిరోధము మాత్రమే అవలంబిస్తారని స్పష్టమైపోయినది.

రష్యా బెదరింపు

రష్యావైఖరి ఎలాగుంటుందని మేమో కనుక్కొన్నాడు. హంగరీని సాయుధముగ నిరోధిస్తే ట్రాన్సిల్వేనియా అంతా జర్మనులు ఆక్రమిస్తారు, కార్పేథియను పర్వతములకు దక్షిణ పశ్చిమములనుండే రుమేనియా రాజ్యమునంతా రష్యనులు ఆక్రమిస్తారు, అని అతని పరోక్షంగా తెలిసింది. తెలియపరిచి, హంగరీ హక్కులను సాయుధముగా నిరోధిస్తామనే ఉద్దేశమే కూలిపోయినది.

అహింసాపరిణామము

అ.భా.కాం.సంఘ తీర్మానపరామర్శ

కాంగ్రెసు సంపూర్ణ అహింసామార్గము ననుసరించునని మహాత్ముని విశ్వాసము

ఒక విలేఖరి సంశయములకు జబాబు

గాంధిమహాత్ముడు నేను హరిజన పత్రికలో అహింసా పద్ధతి అసాధ్యమా? అను శీర్షికక్రింద యిట్లు వ్రాసెను. అహింసా ధర్మానుష్ఠానము నందు మానవకోటి కొంతవరకు సాధకము చేసియున్నదని అంగీకరించియెడల ఇంకను మరికొంత ధర్మసాధన చేయవలసియున్నదనియే అంగీకరింపవలెను.

కాంగ్రెసు మహాసభ గాని చాలమంది కాంగ్రెసు వాదులుగాని అహింసా తత్వమునకు స్వస్తి చెప్పెదరని ఎవరును తలంపరాదు. కొంతవరకు అహింసా ధర్మమునందు కాంగ్రెసువాదులకు నమ్మకము కలదనేవిషయము తిరిగినొక్కివక్కాణింపబడినది. కాని, కాంగ్రెసు మహాసభవారి తీర్మానములో అహింసా ధర్మానుష్ఠానమునకు ఒక పరిమితి నిర్ణయించుకోబడెను. అందువల్ల అహింసా ధర్మము వర్తింపజేయబడు వ్యవహారచక్రము చాలా తగ్గింపబడెను.

వార్ధా తీర్మానమునకు వ్యతిరేకముగా అ. భా. కాం. కమిటీ సభలో కొందరు కాంగ్రెసువాదులు తగినంతమంది ప్రతికూలంగా తమవోటు నిచ్చియుండిరి. ఆ తీర్మానము అహింసా తత్వాచరణ సిద్ధాంతమునకు సంబంధించినదగుటవల్ల ప్రతికూలంగా వోటు ఇచ్చినవారికి కూడా కొంత ప్రాధాన్యము కలదు. ప్రతికూలంగా వోటు యిచ్చినవారి యుద్దేశ మేమనగా, అహింసాధర్మము సర్వకాల సర్వావస్థలయందును ఆచరణీయమైనది. ఆ విషయమును అవిధంగా వోటుయిచ్చిన ఒక వర్గమువారు గ్రహించి నమ్మియున్నారు. వారిసంఖ్య స్వల్పమే యనుటకాక! సాంఘికౌన్నత్యములను తొలగించుకొనుటకు అహింసా మార్గములను సాధనముగా స్వీకరింపవలెనను నమ్మకము చాలావరకు జనులలో వ్యాపించినది.

అహింసా ధర్మము సర్వత్ర అనుష్ఠింప దగినదే యను విషయమును ఒక విలేఖరి సందేహించుచున్నాడు. అట్టి అహింసా ధర్మాచరణము నందు మానవకోటి ఎక్కువగా ముందుకు సాగలేదని అతని అభిప్రాయము. బుద్ధునివంటివారు అవతరించి కొంత ప్రబోధము కలుగజేసిరి గాని వారిజీవితకాలములో వారు సాధింపగల్గినది. అత్యల్పముగా నుండెను ఈ అవతారమూర్తులు వచ్చి వెళ్లిపోయినారు కాని మానవసంఘము యథాస్థితిలోనే యున్నది. ప్రత్యేక వ్యక్తులు అహింసా యోగమును సాధకముచేయుట దివ్యంగానే ఉంటుంది. కాని సంఘము యావత్తు ఏకముగా దానిని అనుష్ఠింపవలెననుట వ్యర్థ ప్రయోజనం కాబట్టి భారతదేశంకూడా తన స్వాతంత్ర్యము కొరకై, హింసాపద్ధతినే అవలంబింపవలెను అని యీ విలేఖరి వాదించుచున్నాడు.

ఈ వాదన సమూలంగా అపభ్రంశమైయున్నది. స్వరాజ్య సంపాదనకొరకైనను కాంగ్రెసు అహింసామార్గమును అనుసరించుటకు తీర్మానించియున్నది. కనుక, అహింసా ధర్మాచరణ ప్రపంచంలో విసించేదనేమాట అసత్యం. దేశమధ్యంలో ప్రజలమధ్య కలిగెడి కలహములను శాంతింపజేయు విషయములో కాంగ్రెసుమహాసభ అహింసాపద్ధతినే అవలంబించునా యని ప్రశ్నింపగా కాంగ్రెసు అంగుకు సరేయని అంగీకరించినది. కాబట్టి కాంగ్రెస్ మరొక అడుగు ముందుపేసినది. పరరాజ్యములవారు దండెత్తిరచ్చినప్పుడు మాత్రమే హింసామార్గమును అవలంబించి శత్రువును డీకొనవలెనని కాంగ్రెసు తీర్మానించినది.

ఈవిషయంలోకూడా కొందరు అ. భా. కాం. కమిటీసభలో ప్రతికూలంగానే వోటు ఇచ్చియుండిరి. ఇదికేవలము అహింసా ధర్మాచరణకు సిద్ధాంతమునకు సంబంధించిన విషయము గనుటవల్ల యీప్రతికూల అభిప్రాయములను కూడ గణనకంపవలసియున్నది. కాంగ్రెసు సభావిధానము, సభలోని అధికసంఖ్యాకుల అభిప్రాయానుసారమే నిర్ణయింపబడవలసి యున్నదని కాని అంకెమూర్తియేచేత అల్పసంఖ్యాకవర్గముయొక్క వోట్లు కర్దుకొనజాలవు. ఏదైన ధర్మసిద్ధాంతమును గూర్చిన అభిప్రాయభేదములు గాని, కార్యక్రమవిధానమునుగూర్చిన అభిప్రాయభేదము గాని అది కొనియెడల అల్పసంఖ్యాకవర్గము అధికసంఖ్యాకవర్గమునే అనుసరించి వర్తించును. కాని, ఒక ధర్మసిద్ధాంతమునకు సంబంధించిన విషయములో ప్రతికూలంగ అభిప్రాయ భేద మొక ప్రత్యేక విభేదముగానే యుండును. ఈ భిన్నాభిప్రాయము యీ భిన్నమతము తగినసమయము వచ్చినప్పుడు కార్యాచరణలో ప్రత్యక్షము కాగలదు. కాబట్టి సర్వకాలములందును సకల ప్రయోజనములకును అహింసాధర్మములే అనుసరింపవలెను దృఢవిశ్వాసము సంఘములో కొందరికి కలిగినది. వారిసంఖ్య స్వల్పమేయగుగాక! అట్టి అహింసాధర్మమును మానవసంఘము అనుష్ఠించవలెనను విశ్వాసము చాలా పెంపొందినది. ఇంతేకంటెను ఇంకను ఎక్కువగా యీవిశ్వాసము వృద్ధియగునా కాదా యనునది మరొక విషయము. కాబట్టి పైన పేర్కొనిన విలేఖరికి కలిగిన సందేహములకు కాంగ్రెసు వర్కింగుకమిటీ తీర్మానము ఎంతమాత్రము ఆధారభూతముగా లేదు. మీదు మిక్కిలి వర్కింగుకమిటీ తీర్మానమువల్ల వారి సందేహములు తొలగిపోయి తుడుచబడనవసినది.

నేను చాలా అసాధారణమైన లోకోత్తర మానవుడనైయు, అహింసాచరణవిషయములో జనులు ఏ స్వల్పాంశమైనను సాధింపగల్గియుండి నప్పటికిని, నాతోబాటు యీఅహింసాశ్రయము కూడా అంతరించిపోగలదు అని వాదనచేయబడెను. ఇది వాస్తవముకాదు. స్వయంగా ధర్మవిచారణ చేయగల నాయకులు కాంగ్రెసుమహాసభలో కలరు. మౌలానా అజదుగారు చాలా సూక్ష్మగ్రాహి. గొప్పమేధావి. బహుగ్రంథవిశారదుడు. అరబ్బీభాషలోను, పరిపీయను భాషలోను ఆయనవల్ల పాండిత్యము గడించిన వారు చాలా కొద్దిమందిమాత్రమే కలరు. అహింసాధర్మానుష్ఠానమువలననే భారతదేశము స్వాతంత్ర్యమును పొందగలదనే విశ్వాసము స్వానుభవజ్ఞానమువల్ల వారికి కలిగినది. దేశాంతర్గతులగు వారికి అహింసామార్గముచే కాంగ్రెసు అవలంబింపవలెనను తీర్మానభాగము విషయమై పట్టుదల వహించినది మౌలానా అజదుగారే. పండిత జవహరలాలుగారు ఎవరికిని జడిసేవారు కారు. దేశచరిత్రజ్ఞానములోను, వర్తమాన లోకవ్యవహార పరిజ్ఞానములోను ఆయన అద్వితీయుడు. స్వరాజ్య సంపాదనకు అహింసాధర్మమే సాధనమును విషయమును ఆయన చాలా దీర్ఘంగా ఆలోచించినవిమ్మట అంగీకరించెను. అహింసా ధర్మానుష్ఠానమును సాధకము చేయలేకపోయినను స్వరాజ్యమును స్వీకరించుటకు చెనుదీయను అని ఆయన చెప్పెను. హింసామార్గమువల్లనైనను స్వరాజ్యమును పొందవచ్చునని ఆయన చెప్పెను. కాని ఆవిషయము మనకు అప్రస్తుతాంశము. స్వరాజ్య సంపాదనకొరకైనను అహింసామార్గముచే అనుసరింపవలెనను నమ్మకము కలవారు కాంగ్రెసు నాయకప్రముఖులలో చాలామంది కలరు. నేను అస్తమించిన వెంటనే వీరందరును యీ అహింసామార్గమును విసర్జించెదరని భావించుట కేవలము వారినందరిని తృణీకరించుట గనుకను. మానవత్వమునే నిరసించినట్లగును. ప్రతివారును తమకు తాము ఆలోచించగలరని మనము నమ్ముచలెను. అంతవరకైనను మనము పరస్పర గౌరవముతో వ్యవహరింపనియెడల మనము వృద్ధిలోనికి రాజాలము. మన సహచరులకు స్వతంత్ర విషయ పరిజ్ఞానము కలదని మనము వారిని గణనకంచిన యెడల వారికి ఆత్మబలమును వృద్ధిచేసిన వారమగుదుము. వారొక నేళ దుర్బల మనస్కులైనప్పటికిని వారు స్వతంత్ర జిజ్ఞాసువులగుటకు మనము తోడ్పడిన వారమగుదుము.

కాంగ్రెసుగాని, కాంగ్రెసునాయకులుగాని, అహింసకు స్వస్తి చెప్పిరని, ఇప్పుడు నాకు వ్రాసినవిలేఖరిగాని, మరెవరైనగాని, నమ్ముతారేమోను. నేను సూచించిన ఆ కొంతవరకైనను, అహింసలో విశ్వాస మున్నదని గ్రహింపబడినది. కాంగ్రెసుకూడా ఆదిశయమును స్పష్టము చేసినది. కాంగ్రెసు జెట్టైన స్థిరమయిప్రకారము

(4 వ పేజి చూడుడు)

ఇటాలియను నావ, విమానముల ధ్వంసము

బ్రిటిషు బాంబర్ల సాహసచర్యలు

సోమాలిలాండులో ఇటలీ సైన్యములు ముందునకు నడుచుచున్నవి

ఏడెనుపై విమానదాడిలో అల్పనష్టము

(రాయిటరు)

కైరో, ఆగస్టు 10:—

బ్రిటిషువిమానదళశాఖ వార్తా ప్రకటన ఒకటి ఇట్లు తెలుపుచున్నది:—

నిన్న మన బాంబర్లు టొబ్రూకు నౌకాశ్రయమున నున్న బాంబులపై దాడి తీసినవి. అవకిరణ స్థానము ప్రక్కన నున్న ఒక నావకు బాంబుల వర్షము తగిలి మంజిపోయినది. మన విమానములు 20 మైళ్ల దూరమునకు వెళ్లినప్పుడు కూడ ఆ నావ నందుచుండినది

కొరింథీలు ఆక్రమణ,

రెండు శత్రువిమానములు నాశనము

సైరోనీ, ఆగస్టు 10:—

కొద్దిపాటి ప్రతిఘటన జరిగిన తర్వాత మన భూసైన్యములు నిన్న కొరింథీలును ఆక్రమించినవి. మనకు జవనష్టము కలుగలేదు. అని ఇవాళ రాత్రి వార్తా ప్రకటన తెలుపుచున్నది. మన బాంబర్లు నెఫ్లీ జయప్రదంగా దాడి సాగించి, అందు శత్రు బాంబరు విమానములను ధ్వంసము చేసి, మరి రెంటికి నష్టం కలిగించినవి. ఇగాక, మరఫిరంగి స్థానము నొకదానిని ధ్వంసము చేసి, పెట్రోలు, సామానులు తీసుకొని పోవుచుండిన యంత్రయానములకు నిప్పంటించినవి. నెఫ్లీ విమానాశ్రయములోని హాంగార్లు, భవనములపై నేరుగా దెబ్బతగిలి, అవి చెడిపోయినవి

తూర్పు ఆఫ్రికాలో

తూర్పు ఆఫ్రికాలో హార్గీసా టుర్గ రానురస్తాలోని స్థానములపై బ్రిటిషుబాంబర్లు దాడితీసినవి. కరీంకనుమభాగమున సైనికులపైనను, విమానధ్వంసక శతఘ్నిస్థానములపైనను బాంబులు వేసినవి. మసావాపై దాడియందు నౌకాశ్రయస్థానమునకు సమీపమున బాంబులు పడినవి విమానధ్వంసక శతఘ్ని దళమున్నచోటున నేరుగా ఒక దెబ్బతగిలింది. విమానదళ బారకాసుల సమీపమునున్న భవనములపై నేరుగా రెండు దెబ్బలుతగిలినవి. విమానధ్వంసక శతఘ్నిగోళములు తీవ్రంగా రేగినవి. మన బాంబర్లను శత్రుపోరాటవిమానములు తాకినవి, కాని నష్టము నొందకుండ తిరిగి వచ్చినవి.

మరొక దాడిలో ఒక బాంబు తేలుచున్న డాకుకు సమీపంగా పడినది. మన బాంబర్లు సురాసమీపమున మాయి అడగావద్దనున్న నూనె డిపోపై దాడితీసినవి. మన విమానములన్నీ తిరిగి వచ్చినవి. కాని, మన పక్షిలకులలో ఒకనికి గాయము తగిలినది.

సోమాలిలాండులో ఇటాలియనులు

ముందుకు నడుచుచుండుట

కైరో, ఆగస్టు 10:—

సైన్యప్రధానస్థానపువార్తాప్రకటన ఇట్లు తెలుపుచున్నది:—

"సోమాలిలాండు: ఇటాలియనులు ఇంకా మన ప్రధానస్థానములపైపు నడుచుచున్నారు. ఇతరరంగములు: అంతా ప్రశాంతముగా నున్నది."

క్రొత్తవార్త లేమీ లేవు

లండను, ఆగస్టు 10:—

ఇవాళ సోమాలిలాండునుండి క్రొత్తవార్త లేమీ లేవు. నిన్న హర్గీసా, ఓడ్వినానుండి ఉత్తరముగా వెళ్ళరాదు మాటుపరచుకొండల పైపు ఇటాలియనువాహనములు నడుచుచున్నవని తెలుపబడినది.

ఏడెనుపై విమానదాడిలో కొద్దిపాటి

జవనష్టము

ఏడెను, ఆగస్టు 10:—

ఇటాలియనువిమానములు మొన్నటి ఇవాళ ఉదయం ఏడెనుపై బాంబులువేసినట్లున్నారు, ఒక పైనికుడు, ముగ్గురు దేశీయులు చాతులైరి. అయిదుగురు పైనికులు, 12 మంది దేశీయులు క్షతులైరి. వస్తువునష్టము స్వల్పము.

యుద్ధనౌకలకు దెబ్బ తగులలేదు

ఏడెను జలసంధిలో మన బ్రిటిషుయుద్ధనౌకలపై ఇటాలియనువిమానములు బాంబులు వేసినవి. నష్టము ఏమీ కలుగలేదు. ఎవరికి దెబ్బ తగుల లేదు.

ఏడెనుసైన్యము ఎక్కువ చేయబడుట

యుద్ధప్రారంభము తర్వాత ఏడెనుసైన్యము చాలా హెచ్చుచేయబడినదని సాధికారముగ తెలుపబడినది.

ఇటలీ జాగ్రత్త

లండను, ఆగస్టు 10:—

ఇటలీమంత్రివర్గము యుద్ధసంబంధమైన విషయములనుగురించి చర్చించినది. తీవ్రమగు తూర్పు ఆఫ్రికాలోని యుద్ధపరిస్థితులలో జరిగిన పోరాటములు శత్రువు హెచ్చుగా నష్టపడినదనుటకూడ చర్చించబడినట్లు ఇటలీ వార్తలు తెలుపుచున్నవి. మందపరిస్థితి గడ్డుదనము తగిన జాగ్రత్తలు తీసికొనవలెనని ఇటలీమంత్రివర్గము నిశ్చయించినదని జర్మను వార్తాసంఘము తెలుపుచున్నది.

ఇండియాకు క్రొత్త సేనాధిపతి

సర్ ఎడ్మండు ఐరనుసైడుగారు నియమింపబడుదురు

లండను, ఆగస్టు 10:—

డెయిలీ టెలిగ్రాఫ్ విలేఖరి పీటరు బరోగారు, సర్ ఎడ్మండు ఐరనుసైడుగారికి క్రొత్త పదవి ఒప్పగింపబడునని సూచించుచున్నాడు. ఇండియాకు సేనాధిపతిని నియమించుట యీసారి బ్రిటిషు సైన్యం వంతనును గావున సర్ ఎడ్మండు ఐరనుసైడుగారిని ఆ పదవికి నియమింపవచ్చునని నమ్మచున్నాగు. (రూటరు)

ఇటాలియను మందుకర్మాగారనాశనము

600 హతక్షతులు

(రూటరు)

లండను, ఆగస్టు 10:—

గత సరువారంనాడు ఇటాలియను మందుగుండు కర్మాగారములో జరిగిన పేలుడువల్ల హతక్షతులు మొత్తము 600 మంది యని స్విట్జర్లాండుకు వచ్చిన వార్తలవల్ల తెలియుచున్నది. ఆ కర్మాగారము పూర్తిగా నాశనమైనట్లు తెలియుచున్నది.

బ్రిటిషు నిర్గమనమునుగురించి

అమెరికాలో విపర్యలు

వాషింగ్టన్, ఆగస్టు 10:—

చైనానుండి బ్రిటిషువారు తమ సైన్యముల నుపసంహరించుకొనెదరను వార్త మొట్టమొదట నిచట కొంత ప్రతికూలవిమర్శకు గురియయ్యెను కాని ఇపు డాప్రతికూలభావము తొలగి జపానును సంతృప్తిపరచు విధానమును బ్రిటిషు ప్రభుత్వమువారు విరమించుకొనుచున్నారా! చైనాలో అచ్చటచ్చట నిస్సహాయంగావున్న తమ సైన్యాలను పనుకకు మరల్చుకొని, జపానువారు మార్గాంతరం లేకుండ చేసెనయెడల, అవసరమగు చర్యలకు దాసుకొనుటకు చైనారంగమున ప్రతిబంధకములు లేకుండ చేసుకొనుచున్నారా అని పలువురు చర్చించుకొనుచు, ఆశావహముగ మాటలాడుచున్నారు. సాంగుహేయందును, ఉత్తరచైనాయందును నిలిపియుంచబడిన విదేశీయ సైన్యములు-ఆయా ప్రభుత్వముల సత్పరివర్తనకు తమ పద్ధనుంచిన "హామీ"లని జపాను అధికారు లిచ్చినవరకు ప్రకటించియుండిరి. జపానువారికమిన వ్యవహారముల విషయమెంతచ్చుచో, తగిన ప్రతికారచర్య దీసుకొనుటకుగాను, బ్రిటిషుప్రభుత్వమువారిపుడు ముందుగనే, జపానునకు "హామీ"గ నున్న తన సైన్యములను తీసుకొని పోవుచున్నదను అభిప్రాయము బలపడుచున్నది.

జపాను సైన్యములు ఇండోచైనాపై దండెత్తివచ్చినయెడల ప్రతిఘటింపవలసినదని, విచీనుండి పరాసు ప్రభుత్వమువారు ఇండోచైనా అధికారులకు ఉత్తరువు పంపినటుల దూషిగ దెలియుచున్నది. ఇండోచైనాలో పరాసువారికి చాల జలాంగర్గము లున్నవి సాధ్యమైనంత త్వరలో, అచట వైమానిక, నౌకాదళములు నింకను హెచ్చింపుటకు పరాసు అధికారులు త్వరితముగ చర్యగయికొనుచున్నారు. (రూటరు)

ఫ్రాన్సు బ్యాంకు కమిషనరు

డా॥ కారల్ మేఫరు నియమింపబడుట

(రూటరు)

బెర్నె, ఆగస్టు 10:—

ఫ్రాన్సుబ్యాంకు కమిషనరుగాను, బ్యాంకు డైరెక్టర్ల బోర్డు మేనేజరుగాను డా॥ కారల్ మేఫరు నియమింపబడెనని జర్మను అధికార వార్తాసంఘము తెలుపుచున్నది. అతడు పూర్వము ఒక బాంకు ప్రెసిడెంటుగా నుండి విరమించియున్నాడు. పారిసులోని బ్యాంకు ప్రధానస్థానము నుండి అతను త్వరగా రాగలడు.

హైమాన్ వద్ద పైయపైనిక

శిబిరంపై దాడి

టోకియో, ఆగస్టు 10:—

శేషదేశం ఒక జపానువారి కాదళం, స్వాటోలేపుకు దక్షిణంగా 12 మైళ్ల దూరంలోనున్న హైమాన్ వద్దనున్న చైనాసైనిక శిబిరములను ఎదిరించింది. అనుకూల జపానుకాదళ సైనికులు గూడ దాడిచేసిరి. హైనాన్ద్వీపమునకు మరింత బిగించుటకు కొరకు జపానుసైన్యాలీతాడి సలిపెనని తెలియుచున్నది. (రూటరు)

యుద్ధకమిటీలలో లీగువారు చేరరాదు

ముస్లిమ్ లీగు అధ్యక్షుని ఉత్తరువు

20 మంది సభ్యులపై డిసిప్లినరీ చర్య

బొంబాయి, ఆగస్టు 10:—

పంజాబు ముస్లిమ్ లీగువారి నిర్ణయము ననుసరించి పంజాబు ముస్లిమ్ లీగు సభ్యులు కొందరు అ. భా. లీగు అధ్యక్షుడగు మహమ్మదాలీ జిన్నాగారిదగ్గరకు రాయబారము పెడలికి తగు సభ్యులు యుద్ధ కమిటీలలో చేరరాదని గావింపబడియుండిన ఉత్తరవును ఉపసంహరించి, యుద్ధమునకు తమ్ము పూర్తిగా తోడ్పడ నివ్వవలెనని కోరుటకు వారు జిన్నాగారివద్దకు వెళ్లిరి. రాయబార వర్గములో నవాబ్ సర్ షాహవాజ్ ఖాను, (నాయకుడు) రాజా గజన్ఫర్ అలీఖాను, మహమ్మదుఅలీ జఫ్రీగార లండిరి. పంజాబులో మహమ్మదీయుల ప్రత్యేకస్థితిని వారు తెలియజేసి, స్థితిగతులను జిన్నాగారు క్షుణ్ణముగా విచారించి పంజాబుకు లీగు వర్కింగ్ కమిటీతీర్మానమును వర్తింపకుండ చేయవలెనని వారు కోరినట్లు తెలియుచున్నది (యు. ప్రె)

పంజాబును మినహాయించుటకు

కారణము లేదు

బొంబాయి, ఆగస్టు 10:—

తనకును రాజప్రతినిధికిని రాయబారముల జరుగుచున్న కాలములో లీగు సభ్యులు యుద్ధ కమిటీలలో చేరరాదని లీగువర్కింగ్ కమిటీవారు గావించియుండిన తీర్మానమునుండి పంజాబును మినహాయించుటకు కారణ మేమియు నగపడదని రాయబారవర్గమును చూచి మాట్లాడిన తరువాత జిన్నాగారొక ప్రకటనగావించిరి.

ఆయన ప్రకటన ఇట్లున్నది:—రాయబారవర్గ మువారు చెప్పినదానిని నేను సావకాశముగా వింటిని వారు చెప్పినదంతయు నాచేజాగ్రత్తగ విచారింపబడియుండెను. పంజాబువిషయమై మరియొక మార్గమును అవలంబింపవలసిన అవసరము నాకగపడదు. నాకును రాజప్రతినిధికిని రాయబారము లింకను జరుగుచుచేయున్నవి. అవి సంతృప్తియైనతరువాత లీగు వర్కింగుకమిటీ వారు గావించు తీర్మానము ననుసరించి లీగు సభ్యులు యుద్ధకమిటీలలో చేరవలెనా లేదా యనువిషయమై నేను తిరిగి ఒకప్రకటన గావింతును. కావున బొంబాయిలో జూన్ 17 తారీఖున గావింపబడియుండిన తీర్మానానుసారము రాయబారవర్గమువారు నడుచుకొనవలెనని కోరుచున్నాను పంజాబులీగువారుగూడ తదనుసారము నడుచుకొనవలెను వారు యుద్ధకమిటీలనుండి వెంటనే రాజీనామా నివ్వవలెను. నా ప్రత్యుత్తరమును వారు పంజాబు ముస్లిమ్ లీగువారికి అందజేయవలెను. నాకును రాజప్రతినిధికిని రాయబారములు జరుగుచుండగా మహమ్మదీయులు యుద్ధకమిటీలలో చేరరాదని వారు కోరవలెను. వెంటనే వారిట్లు చేసినచో లీగు ప్రతిష్ఠ హెచ్చును. భారతదేశమునందలి మహమ్మదీయుల సంఘీభావము నది ప్రకటించును. ఒక నాయకుడు చెప్పినట్లు మహమ్మదీయులు నడుచుకొందురని గూడ లోకమునకు తెలియును, మన పోరాటమున కది తోడ్పడును.

(ఆ. ప్రె.

రాయబారవర్గనాయకుని అభిప్రాయము

బొంబాయి, ఆగస్టు 10:—

రాయబారవర్గనాయకుడగు మౌలానా అబుల్ కలాం ఆజాదుగారికి జిన్నాగారిచ్చిన ప్రత్యుత్తరమును ఆమోదించుమను ఆసామాన్యాయ ముస్లిమ్ లీగు వర్కింగుకమిటీవారు తీర్మానించిరి. ఆసామాన్యసభయందలి లీగుసభ్యులు తమ తీర్మానములో తెలుపు 100 కి 5 వంతులు లీగునిధికి చెల్లింపవలెనేగూడ సభవారు కోరిరి. లీగుకాన్సిలుయొక్క రాబోవుసమావేశము సెప్టెంబరులో షిలాంగునందు జరుగును. (ఆ. ప్రె.)

వార్తలు - విశేషాలు

కరాచీ కెక్కడ విమానదాడి తగులుతుందో అని ప్రత్యేకంగా తన్నివారణ యేర్పాట్లను గూర్చి పరిశీలించుటకై నియమింపబడిన ఉద్యోగి ప్రధానమైన నీటి సరఫరా, మురికినీటి పోక, రోడ్లు, టెలిఫోను, టెలిగ్రాములు, విద్యుచ్ఛక్తి రక్షణ విషయంలో అందరుతను సంబంధించిన వారితో మాట్లాడి వాటికేమి అంతరాయం జరగకుండా ఉండే యేర్పాట్లు చేస్తున్నారు.

* * *

ఎంత కరువు దెబ్బతిన్నా హిస్సారు యుద్ధ సహాయానికి రెండు ఫైటరు విమానాల నీయటానికి నిశ్చయించుకొని అప్పుడే ఒక విమానంకర్పు లక్షనలభయివేలు వసూలుచేసింది.

* * *

బీహారు రాష్ట్రానికి యుద్ధశాఖ అట్టే దగ్గరలోలేదు గాబట్టి అన్ని రాష్ట్రాలతోబాటు సమంగా వారు రిక్రూటు ఇవ్వనక్కర్లేదని వేయటానికి వీలులేదని బీహారు వాణిజ్య సంఘం వారు తీర్మానంచేసారు.

* * *

భారతదేశం శక్తి ఉన్నంతవరకు యీయగలంత జనాన్ని, ధనాన్ని, వస్తుసముదాయాన్ని యుద్ధం జయంప్రదంగా ముగిసేటందుకు సహాయం చేయవలసిందే అని, అది మనకోసమే అని అల్వారు మహారాజాగారు విజ్ఞప్తిచేసారు. మహారాజాగారు, మహారాణిగారు వారి యిద్దరు కుమార్లు, యిద్దరు కుమార్తెలు యుద్ధం ముగిసేదాకా వారి స్వంతఖజానాలోనుంచి తమకు రోజుఖర్చు అయ్యే మొత్తం యిస్తామని వాగ్దానం చేసారు. ఇంతేగాక వెలకు రెండువేల సంస్థానం ఖజానాలోనుంచి యిస్తారు. ప్రజలు గూడా యిప్పటికి యుద్ధనిధికి 2500 యిచ్చారు.

* * *

ఈదేశంలో క్రొత్తకేవస్తువులలోనుంచి కాకిరంగు తయారుచేయటానికి వార్ సప్లయి బోర్డు వారు ప్రోత్సాహం చేస్తున్నారు.

* * *

జూలై 31 ఆఖరుకు ఇండియను రెడ్ క్రాసు సొసైటీ, సెంటుజాను అంబులెన్సు ఆసోసియేషను, సెంట్రలు జాయింటు యుద్ధసంఘానికి 9 లక్షల 33 వేల 5రి రూపాయిలు వచ్చినవి.

* * *

సారిగ్రామిక సంస్థ లేవైనా తమకుస్థోమతచ్చే లాభాలనుంచి యుద్ధనిధికిస్తే ఆ మొత్తాన్ని ఇంకంటాక్సు కిందికి రాకుండా నిషేధించటానికి భారత ప్రభుత్వానికి అధికారం లేదంటూ ఒక ప్రకటన చేసారు. బ్రిటనులో గూడా యిటువంటి నిషేధం లేదట.

* * *

సిక్కులు రాయలు ఇండియను సేనలో చేరేటట్లయితే కేశఖండన చేయించాల్సి ఉంటుందని యేదో ఒక వార్తాపత్రిక ప్రచురించిందట. అటువంటి దేమీ అవసరం లేదని సిక్కులు వారి మతాచార ప్రకారం ఉంచుకోవలచిన చిహ్నాలన్నింటినీ ఉంచుకోవచ్చునీ భారత ప్రభుత్వం వారొక ప్రకటన చేసారు.

* * *

బీహారు యుద్ధవిమాన నిధి యిప్పటికి 2 లక్షలు దాటింది.

* * *

ఈ దేశంలో విమానాల ఇంజనులకు పనికి వచ్చే లూబ్రికేటింగు ఆయిలును తయారుచేయటానికి తగ్గ యంత్రాలనుకొనటానికి వార్ సప్లయి బోర్డు వారంగీకరించారు.

* * *

ఇప్పుడు వేసంకాలములో యిచ్చే సెలవులను మళ్లీ అక్టోబరు నుంచి డిసెంబరు దాకా యిచ్చేటట్లు మార్చవేస్తే బాగుంటుందేమో అని బొంబాయి విశ్వవిద్యాలయంవారు ఆగస్టు 21 సమావేశంలో ఆలోచిస్తారు.

ఇంకో ముఖ్యవిషయంగూడా చర్చిస్తారు. మిలిటరీవిద్యను ప్రత్యేకంగా యూనివర్సిటీలో ఒకశాఖను పెట్టాలని ఆశాఖకొక డైరెక్టరును, రీడరును నియమించాలనికూడా ఆలోచిస్తారు.

* * *

భరతపూగుసంస్థానం పెద్దమగవీరుగ మహాత్ముగ పిచ్చెత్తి జనప్రోత్సుంమీద పడబోతుందని తెలిసి యువకులైన మహారాజాగారు తుపాకి తీసుకొని 17 గుండ్లు పేల్చి దాన్ని లూటు తీసారు. ఏనుగుకు దెబ్బలు తగుంకొనటానికి నెల రెండ్లెల్లు పట్టుతుంది.

* * *

సింగు అసెంబ్లీసమావేశం అక్టోబరుమధ్యలో సమావేశమవుతుంది.

* * *

ఈమధ్య మే 28 తేదీని పాంచాలం, తిండి వసమధ్య రైలుపట్టాలమధ్యలో తైత్వేల తీసియరు గవర్నమెంటు ఇన్ స్పెక్టరు లెఫ్టినెంటు కర్నలు ఆర్. ఇ. గార్డనుగారు విచారణచేసి యీప్రమాదం తుపానుగాలివల్ల జరిగింపని ఆ గాలికే రైలుబండిలో 10 బండ్లలో ఆరు పడిపోయాయని నివేదికలో తెల్పారు.

* * *

పంజాబు ప్రభుత్వం 5 వేలు రూపాయల, అంతకుపై చిలుకు అమ్మకాలన్నిటిమీద పన్ను వేసే ఆలోచనలో ఉంది. ఇటువంటి పన్నులకు సంబంధించిన సూచనలను ఆ ఉపసంఘం చేసింది. వీటివల్ల 40 లక్షలు ఆదాయం వస్తుందనుకున్నారు. వచ్చే అక్టోబరు సమావేశంలో యిది ఒక బిల్లురూపంగా రావచ్చు.

సిరియా మార్గబంధనము

మిలిటరీ వయస్సుగల అన్యదేశస్థులపై నిషేధము

లిచీప్రభుత్వ ఉత్తరువు లమలుపరచుట

(రూటరు)

అంకారా, ఆగస్టు 10:—

మిలిటరీవయస్సుగల బ్రిటిషుపౌరులకు, ఇతర దేశస్థులకు సిరియా లేవరిహార్దులను ఇప్పుడు మూసివైచినది. ఇంతవరకు ఫ్రాన్సు లొంగిపోయినను, బ్రిటిషుపౌరులు సిరియాద్వారా రాకపోకలు సాగించగలిగియుండిరి. ఇప్పుడు లిచీప్రభుత్వము ఉత్తరువుప్రకారము, యుద్ధకక్ష దేశములకు చెందు, మిలిటరీవయస్సుగల పౌరులందరికి ప్రయాణానుమతిపత్రములు ఇవ్వకూడదని ఫ్రెంచి కౌన్సులేటులకు తెలుపబడినది. ఈవరకు సిరియాలోనున్న బ్రిటనులకు టైలకు వెళ్లడానికి అనుమతిపత్రాలుకూడా ఇవ్వకూడదని సిరియా అధికారులకు ఉత్తరు లీయబడినవి. ఈ నిర్ణయముద్వారా, టర్కీ, పాలస్తీనాలకు సిరియా మార్గముగా ఇక మీదనుండదు. ఇస్తాంబూలు, బాగ్దాదుకు వెళ్లేటాంసు ఎక్స్ప్రెస్సుబండి రెండుచోట్ల సిరియాద్వారా వెళ్లుతుంది. కాబట్టి ఆ మార్గముకూడ బ్రిటిషు పౌరులకు లేకుండ జేయుటయను చున్నది.

బ్రిటిషుజలాంతర్గామి

నష్టమగుట

లండను, ఆగస్టు 10:—

బ్రిటిషు జలాంతర్గామి "ఓడిన్" తిరిగి రావలసినది చాలాకాలము క్రిందటనే కాని రాలేదు. అందువల్ల నష్టమయినదని భావించవలెనని అడ్మిరాల్టివారు తెలుపుచున్నారు.

డీగాల్ సేనాని సాదృశ్యం

సాత్విక నిరోధ మార్గము

మహాత్ముని ప్రశంస

బొంబాయి, ఆగస్టు 11:—

డీగాల్ సేనాని ఫ్రెంచి పురుషులను స్త్రీలను సాత్విక నిరోధం అవలంబింపవలెనని కోరిన అంశాన్ని గాంధిమహాత్ముడు సాదృశ్యం చూపుతూ యివ్వాళ హరిజన్‌లో ఒక వ్యాఖ్య వ్రాసారు. "ప్రపంచమంతా గూడా తప్పనిసరిగా, తెలియకుండానే దౌర్జన్యరాహిత్యమార్గాన్ని అనుసరిస్తున్నదని వారు ఆ సాదృశ్యంలో చూపించారు.

"ఇంతటితో ఆయన భావాలన్నీ మారికవని కాదు. చేతనైతే శత్రువును నాశనంచేయవలెననే ఆయన కోరును. ఈ సాత్వికనిరోధం దౌర్జన్యరాహిత్యంతోగూడిందని చెప్పటానికిన్నీ యేమాత్రం అవకాశం లేదు డీగాల్ సేనాని తన దేశస్థులకు యిచ్చిన సలహా సెందుకు సాదృశ్యంగా చూపుతున్నానంటే ప్రపంచం అంతాగూడా తప్పనిసరిగా తెలియకుండా దౌర్జన్యరాహిత్య మార్గాన్ని అనుసరిస్తున్నదని చూపటానికే. (ఆ. ప్రె)

రాయపురం గవర్నమెంటు ఆసుపత్రి

క్రొత్త భవనములను

మద్రాసు గవర్నరుగారు

బహిరంగపరచుట

చెన్నపురి, ఆగస్టు 10:—

మద్రాసు గవర్నరు సర్ ఆర్థర్ హోప్ గారు నిన్న సాయంత్రము రాయపురం గవర్నమెంటు ఆసుపత్రిలో క్రొత్త భవనము ప్రారంభోత్సవము సలిపిరి. అందు 104 రోసులు పరుపులు ఏర్పాటున్నవి. ఈభవనము లన్నియు కలిపి "హోప్‌బ్లాకు" అని పిలువబడును. ఇందులో ఒక వార్డునకు కెప్టెన్ కృష్ణస్వామి గారు చేసిన సేవకుగాను వారిపేరున అభిలషణములలో ఒకవార్డు పిలువబడునని గవర్నరుగారు చెప్పిరి. ఆసుపత్రి సూపరింటెండెంటు డా॥ శ్రీ దినకరరావుగారు అస్వస్థత వహించిరి. సర్జన్ జనరల్, మేజర్ జనరల్ విల్సన్ గారు ఆసుపత్రిగురించి యు, ఈ క్రొత్తభవనముల ఆవశ్యకతను తెలుపుచూ, రోగులకు కొంతవరకు చోటు ఇందు ఏర్పాటు చేయబడెననియు, ఇవి గవర్నరుగారి పేరిట పిలువబడుట ఎంతయు యుక్తముగా నున్నదనిరి.

మద్రాసు గవర్నరు సర్ ఆర్థర్ హోప్ గారు క్రొత్తభవనముల ప్రారంభోత్సవము చేయుచూ, ఇట్టి అవకాశము తమకు లభింపజేసినందులకు కృతజ్ఞత తెలుపుచూ, ఈ ఆసుపత్రి ఉద్యోగులు గావించిన సేవ, అనుపమానముగా వచ్చుచున్న సాంప్రదాయమును ప్రశంసించిరి. రెండేండ్ల క్రితమే ఇచ్చట వికిత్సాపొందుచున్న రోగుల కన్న 60% రోగులకు స్థలము కొరవడియుండెను. అన్ని ఆసుపత్రులందును నా పరిస్థితి యిటులనే యుండెను గాని ఇప్పుడు ఇచ్చట ఈ భవనములలో గావించిన యేర్పాటులవల్ల అవసరము మేర్తిగా తీరకపోయినను, యథాశక్తి, ఇవి కొంతవరకైనను రోగులకు ఉపయుక్తముగ నుండగలదని తలచుచున్నారనిరి.

కాంగ్రెసుకార్యసంఘసభ

వైస్రాయిప్రకటనపై చర్చించును

వార్ధాలో

వచ్చే ఆదివారం జరుగనుండుట

కలకత్తా, ఆగస్టు 10:—

ఈనెల 18 వ తేదీని అనగా వచ్చే ఆదివారం నాడు వార్ధాలో భారతజాతీయ కాంగ్రెసు కార్యసంఘ సభ జరుగనుంది దని మౌలానా అబుల్కలాంఆజాదుగారు ప్రకటించారు. రాజప్రతినిధి ఆఖరునచేసిన ప్రకటన మొదలైనవిషయాలనుగురించి సభవారాలోచిస్తారు. సభ్యులు కొనివారిలో డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులు, ఆచార్య నరేంద్రదేవు, హరికృష్ణమహాతాబు, శ్రీమతి విజయలక్ష్మిపండిటు గర్లను మౌలానాగా రాహ్వానించారు. (అ. ప్రె)

(1 వ పేజి తరువాయి)

అహింసయొక్క ప్రకాశము తగ్గినదనియు, అవకాశమును తగ్గినదనియు నేను ఒప్పుకొనెదను. కాంగ్రెసు దాని అవకాశమును, ఎంత తగ్గించినప్పటికినీ, ఇప్పుడు నేను చేయుచున్న వాదమునకు, అదియే చాలును. అహింసారంగము విస్తరించుచున్నదని నావాదన. కాంగ్రెసు అహింసను కొంతవరకు అంగీకరించినప్పటికిని నా వాదమునకు బలము నే యిచ్చుచున్నది

మన మిప్పటికి సృష్ట్యాదినుండియు చరిత్రను గమనించినచో మానవుడు అహింసా మార్గమునే అభివృద్ధి యగుచున్నట్లు తెలియగలదు. మన పూర్వీకులు నరభక్షకులని చెప్పెదరు. కొంతకాలమునకు వారును అది మాని మృగముల వేటాడి వాటిని భక్షించుచుండెడివారు. మరికొంతకాలము గడచిన మీదట వేటగాని జీవికమనిన సిగ్గయినది. ఆ జీవితమును వదలి తరువాత వ్యవసాయమునకు దిగిరి. ఆహారమునకై భూమాత మీదనే ఆధారపడిరి. ఈ విధముగ దేశాటనమును మాని, ఒక చోట స్థిరముగ నుండి గ్రామములను పట్టణములను నిర్మించి, ఒక కుటుంబీకుడై, ఒక జాతివాడై, ఒక దేశపువాడై, అభివృద్ధి గాంచెను. ఇదియంతయూ చూచినపుడు హింస తగ్గిపోయి అహింస పరిణామమగుచున్నదని గాదా? అట్లు గాకున్నయెడల, ఇప్పటికి మానవజాతి అంతరించియుండెడివలసినదే. తక్కుంగల జాతులన్నియును నశించియుండవలసినదే

ప్రవక్తలు, అవతారపురుషులు, హెచ్చుమక్కువ అహింసను బోధించిరి. వారిలో ఎవ్వరునూ హింసను బోధించెద మనలేదు. అంతకన్నా ఏమనగలరు? హింసను బోధించనక్కరలేదు. మానవులయందు దౌర్జన్యజంతుస్వభావమున్నది గాని, ఆత్మదౌర్జన్యరహితమైనది. ఆత్మప్రబోధము గలిగినపుడు, దుర్జనుడు గాజాలడు. అహింసామార్గమున అభివృద్ధి గాంచును. లేదా, ఆత్మనాశమును గాంచును. అందుచేతనే మహాప్రవక్తలును, అవతారములును, సత్యము, పథ్యము, సౌభ్రాతృత్వము, న్యాయము మున్నగు అహింసాసూత్రములనే నేర్పిరి.

చరిత్ర ఈ విధముగా నున్నప్పటికిని అహింసయే నిలిచి యుండునటులు గాన్పించుచున్నది. ఇప్పుడు నాకు వ్రాసిన విలేఖరి వంటి విజ్ఞులు సహితము దౌర్జన్యమునే పరమాస్త్రముగ తలంచుచున్నారు. నేనీ వ్యాసమునందు చూపినటుల చరిత్రయు అనుభవమును, వారికి ప్రతికూలముగ నున్నవి. మానవజాతి, ఇంతవరకును అహింసామార్గముననే అభివృద్ధిగాంచిరని మనము నమ్మేయెడల ఇంకను ఆమార్గముననే అది అభివృద్ధి గావలెను. ప్రపంచములో ఏదియు స్థావరముగ నుండదు. ప్రతినిదిని ఎన్నోమార్పులు చెందుచుండును. అభివృద్ధిలేకున్న క్షీణిస్తున్న వుండవలెను. ఈ శాశ్వత దశాచక్రమునకు అతల ఒక భగవంతుడు తప్ప మరెవ్వరునూ వుండజాలరు. ఇప్పుడేర్పడిన మహాసంగ్రామముతో హింస అత్యుచ్ఛస్థానమునాక్రమించినది. అది నశించనిగూడ నామనస్సుకు స్పష్టముగనున్నది. మానవజాతి అహింసాయొక్క ప్రభావమును ఇప్పుడు గమనించినటుల ఇతరకెప్పుడును గమనించ లేదని నాను నిత్యమును ఆశేకఅంశములు స్పష్టముచేయుచున్నవి.

పాశ్చాత్య దేశములనుండి నాకువచ్చెడి లేఖలను చూచినప్పటికిని అట్టి నమ్మకమే కలుగుచుండును. ఎంత కొద్దియైనను కాంగ్రెసు అహింసాబద్ధమయ్యేయున్నది ఇప్పుడు నాకువ్రాసిన విలేఖరి యు ఆయనతో బాటు సంశయించుచున్నారను తమకుగల అనుమానమును అన్నిటిని వదలివేసి అహింస అనేపవిత్రాగ్నియందు సంపూర్ణవిశ్వాసముతో దుముకవలెనని గోరుచున్నాను. అప్పుడు కాంగ్రెసు మరల వెనుకటి మార్గమునే అనుసరించు నను టకు సందేహము లేదు.

చాంగ్‌కైషేక్ భవనం శిథిలమగుట

టోకియో, ఆగస్టు 10:—

నిన్నటిదినం, జపానువిమానాలు చుంకింగు నగరముపై పలిపిన దాడిలో, చాంగ్‌కైషేకు నివసించు భవనమున కొంతభాగము బాంబులచే శిథిలమైనదని డోమీ ఏజన్సీవార్తలు తెలుపుచున్నది. (రూటరు)

విద్యార్థులకు సైనిక శిక్షణము

బెంగాల్ కౌన్సిలులో చర్చ

కాంగ్రెస్ ప్రతిపాదన వీగిపోవుట

కలకత్తా, ఆగస్టు 9:—

భారతవిద్యార్థులను సైనిక, నౌకాదళ, విమాన దళాధికారులుగా తయారుచేయు నిమిత్తమై విశ్వవిద్యాలయ కేంద్రములలో సైనికకళాశాలల నేర్పరుపవలె ననియు, ఆత్మరక్షణమునకుగాను లైసెన్సులేకుండ బ్రిటిష్ ఇండియాప్రజలు ఆయుధములు నుంచుకొనుట నవకాశ మొసంగవలెననియు, నేడు బెంగాల్ కౌన్సిలులో రెండు ప్రతిపాదనములు గావింపబడెను.

కాంగ్రెస్ వారి ప్రతిపాదనము

మొదటి ప్రతిపాదనమును కాంగ్రెస్ పార్టీ సభ్యుడగు శ్రీ లలితచంద్రదాసుగారు గావించుచు ఇంగ్లండులోను, ఐరోపాఖండమునందును విద్యార్థులకు సైనికశిక్షణ మొసంగబడుచుండె ననియు, భారతదేశములోమాత్ర మట్టి అవకాశములు లేకపోయె ననియు చెప్పెను. యుద్ధము భారతదేశమునకు దగ్గరకు వచ్చుచుండుటచేత బ్రిటిష్ ప్రభుత్వమువారును, ఇండియాప్రభుత్వమువారును భారతీయులయెడల తామవలంబించుచుండిన అపనమ్మకమును విడనాడి యువకులకు ఆత్మరక్షణోపాయములను నేర్పవలెనని అడుగుకొనెను.

ప్రభుత్వ ప్రత్యుత్తరము

ఈ విషయము ఇండియాప్రభుత్వమునకు సంబంధించినది తాము సభలో జరిగిన చర్చను ఇండియాప్రభుత్వమునకు పంపుదురు. ప్రతిపాదనములోని సూచన ఆనాచరణీయమని తన స్వకీయాభిప్రాయము అని ప్రభుత్వపక్షమున సర్ విజయప్రసాదుగారు చెప్పిరి.

హుమయూనుకబీరు ప్రతిపాదనము

హుమయూన్ కబీరుగారు రెండవ ప్రతిపాదనమును గావించుచు ఆంగ్లదేశములో ప్రతివారు ఆయుధములు కలిగియుండవచ్చుననియు, భారతదేశములో గూడ నట్లే యుండవలెననియు చెప్పెను.

ఈ విషయము ఇండియాప్రభుత్వమునకు సంబంధించినదనియు, వోటింగులో ప్రభుత్వమువారు తటస్థముగా నుండుదురనియు, చర్చను ఇండియాప్రభుత్వమునకు పంపుదురనియు హోంమెంబరు ప్రత్యుత్తర మొసంగుచు చెప్పెను.

మొదటి ప్రతిపాదనము 23-15 వోట్లతోడను, రెండవ ప్రతిపాదనము 18-12 వోట్లతోను నిరాకరింపబడెను. ప్రభుత్వమువారు తటస్థముగా నుండిరి. (అ. ప్రె.)

* * *

బెంగాలులో మద్యపాననిషేధము

ఎసెంబ్లీలో ప్రభుత్వపాలసి ప్రకటనము

క్రమక్రమముగా నమలుచేసెదరట

కలకత్తా, ఆగస్టు 9:—

నేడు బెంగాల్ ఎసెంబ్లీలో మద్యపాననిషేధమునుగూర్చి చర్చ జరుగగా క్రమక్రమముగా దాని నమలుచేయుపద్ధతిని ప్రభుత్వమువారవలంబించెదరని ప్రభుత్వమువారు చెప్పిరి.

కాంగ్రెస్ సభ్యుని ప్రతిపాదనము

కాంగ్రెస్ సభ్యుడగు హరేంద్రనాథరాయ్ ఛౌదరీగారు మద్యపాననిషేధబిల్లును పెట్టెక్కమిటీకి పంపవలెనని కోరుచు యితర రాష్ట్రములు ముందుకు పోవుచుండెననియు, ఈ విషయమున బెంగాలు వెనుకబడుట సమంజసము కాదనియు, చెప్పిరి ప్రభుత్వమువారు మద్యపాననిషేధమును అమలు చేయవలెనని హృదయపూర్వకముగా కోరుచో ఈ వ్యవసనములో బెంగాలులో రెండవ స్థానము వాక్రమించిన 24 పరగణాలలో వెంటనే అమలుపరుపవలెనని చెప్పెను. తనబిల్లు మద్యపాననిషేధమును జయప్రదముగా అమలు చేయుటకు తోడ్పడునని హరేంద్రనాథుగారు చెప్పిరి.

ప్రభుత్వ ప్రతిఘటనము

ఎక్సైస్ శాఖామంత్రి ప్రతిపాదనము వెదుర్చుచు మద్యపాననిషేధము అమలు చేయబడిన యితర రాష్ట్రముల అనుభవమువలన క్రమక్రమముగా మద్యపాననిషేధము కొనసాగించు బెంగాల్ ప్రభుత్వ పద్ధతి సమంజసమైన దని తేలెననియు, ప్రస్తుత ఆర్థికస్థితిలో భారీయెత్తున మద్యపాననిషేధమును అమలుపరుచుట వీలు లేదనియు, ఇప్పుడుచేసినచో నిర్మాణ కార్యక్రమమునకు ద్రవ్యము లుండవనియు మంత్రి చెప్పెను. ప్రభుత్వమువారి ఆశయము సంపూర్ణముగా మద్యపాననిషేధము గావించుటయేయైనను, క్రమక్రమముగా జాలని ప్రభుత్వమువారు తొందరపడుదురని అయన చెప్పెను.

రాయిఛౌధురీగారి ప్రతిపాదనము వోటులేకుండ నిరాకరింపబడెను.

హోయమను నేరముల బిల్లు

హోయమను కొన్ని రకముల నేరములను క్షమించుటకు కాంగ్రెస్ సభ్యుడగు డాక్టర్ నళినాక్షి సన్యాలుగారు ఒక బిల్లును ప్రతిపాదించిరి.

భారతదేశమునకు సైనిక స్వపరిపాలనము

రాజప్రతినిధివద్దకు మితవాదనాయకుల రాయబారము

పూణా, ఆగస్టు 9:—

నేటిమధ్యాహ్నము మితవాదనాయకులు, అనగా నేషనల్ లిబరల్ ఫెడరేషను ప్రతినిధులు డాక్టర్. పి పరాంజపీగారి నాయకత్వమున రాజప్రతినిధివద్దకు రాయబారము వెళ్లి త్వరలో భారతదేశమునకు "సైనిక స్వపరిపాలన" మొసంగవలెనని కోరిరి. రాయబారవర్గములో సర్ కావస్జీ జహాంగీరు, పండిత హృదయనాథకుంజ్రూ, పి. యన్. సప్రూ, బి. యన్. బాసుగార లుండిరి రెండవవరుస రక్షకసైన్యము నేర్పరుపవలెననియు, క్షాత్రజాతులు, క్షాత్రజాతులుకానివారు అను తరగతులకు విచక్షణ తొలగింపవలెనని కూడ, జనసామాన్యమునకు సైనికోద్యోగములయందు ఉత్సాహము కలిగింపవలెననియు వారు సమర్పించిన విజ్ఞాపనములో కలదు. అధికారుల నియామకమునందు జాతిపక్షపాతము కనబరుచుచుండును. వారు దుఃఖించి, భారతీయుల కెంతవరకు అధికారపదవులొసంగదగునో అంతవరకు యివ్వవలెననియు, ఇందుకై విశ్వవిద్యాలయ సైనికదళములను సంపూర్ణముగా నుపయోగించుకొనవలెననియు విజ్ఞాపనము కోరెను.

ఇదివరకు ఒక విమానదళముమాత్రమే యుండెను. ఇప్పుడు మరి మూడు దళము లేర్పరుచుట యెంతమాత్రమును చాలనియు, కెనాడా, ఆస్ట్రేలియా దేశములలో విమానదళములకు ప్రోత్సాహము చేసినట్లు యిచ్చుటకూడ చేయవలెననియు, రాయల్ ఎయిర్ ఫోర్సులో వీనూన బోడకులుగా భారతీయులకు పూర్తి అవకాశ మొసంగవలెననియు విజ్ఞాపనము కోరెను.

భారతనౌకాదళము భారతీయ అధికారుల చేతులలోనే యుండవలెను. యుద్ధమునకు కావలసిన మందుగుండు, యితర సామగ్రి భారతదేశములోనే తయారు కావలెను. ఇందుకు కావలసిన ఖర్చునీ భారతీయులు పంతోషముగా భరింతురు అని విజ్ఞాపనములో కలదు. ఒక గంట సేపు రాయబారవర్గమువారు రాజప్రతినిధితో యిష్టాగోష్ఠిగా మాట్లాడిరి. (అ. ప్రె.)

ఖాక్సారులకు దొరతనంవారి షరతులు

సర్ సికిందరు ప్రకటన

లాహోరు, ఆగస్టు 9:—

"ఖాక్సారులు సాంఘికవిషయాలలో మాత్రమే పనిచేస్తూ వుండవలెను. 1940 ఫిబ్రవరి 28 వ తేదీని పంజాబు దొరతనంవారు చేసిన వుత్తరువును తాము వుల్లంఘించమని ఖాక్సారులు పూచీకతుల నియ్యవలెను. ఇతరరాష్ట్రాల నుంచి పంజాబువచ్చిన ఖాక్సారులందరూ తమ రాష్ట్రాలకు వెళ్లిపోవాలి వీరేలాగుచేస్తే ఖాక్సారులు అక్రమసంఘానికి చేరినవారు కారని దొరతనంవారు ప్రకటిస్తారు. ఇప్పుడు దేశంలో వలంటీరదళాలను గురించి ఇండియాదొరతనంవారొక వుత్తరువును చేసినందున ఖాక్సారుల డ్రిల్లును గురించి ఫిబ్రవరి 28 వ తేదీని రాష్ట్రీయ దొరతనంవారు చేసిన వుత్తరువును రద్దుచెయ్యగూడదు." అని సర్ సికిందరుగారు చెప్పారు.

బర్మా ఖాక్సారునాయకుని ప్రకటన

"నే నిమగ్న ఇండియాలో వేలూరు జయిలులోవున్న అల్లామామష్రకీగారితో మాట్లాడాను. దేశంలో ఖాక్సారులు శత్రుదేశాలవారితో సంబంధం కలిగివున్నారనే అభిప్రాయం దొరతనంవారికి కలిగింది. ఈ అభిప్రాయం తొలగిపోయేలాగు ఖాక్సారులందరూ ప్రభుత్వంవారి ఉత్తరువులకు చట్టాలకు బద్ధులై నడుచుకుంటూవుండవలెను. ఖాక్సారులు శత్రుదేశాలవారికి సహాయం చేస్తున్నారని పంజాబు ప్రధానమంత్రి సర్ సికందరుగారు స్పష్టంగా చెప్పారు. నేను వేలూరు జయిలులో అల్లామామష్రకీగారితో కలిసి ఆరు రోజులున్నాను. ఆయన జయిలులో నిబంధనల వన్నిటిని సరిగా నెరవేరుస్తున్నాడు. ఖాక్సారులు డ్రిల్లు చెయ్యగూడదు. యుద్ధనిధికారములను ఆయుధాలను ధరించగూడదు. కీటిని ధరించడానికన్నీ, డ్రిల్లు చెయ్యడానికన్నీ ఆయన మతి నియ్యవలెనని స్పష్టముగా ఇండియా దొరతనంవారిని కోరవలెను. అని బులందుమహారు వాస్తవ్యుడున్నూ, బర్మాలో ఖాక్సారు నాయకుడున్నూ అయిన ఆగాగజన ఘరాలీగారు ప్రకటించారు. (అ. ప్రె.)

ఇంగ్లండులోనున్న ఆస్తులపై తనబిల్లు ఆధారపడుచుండెనని అయన చెప్పెను. కొన్నిరకముల నేరములను శిక్షించుటకు 1935 సం॥పు ఇండియా ఆక్టులో యేర్పాటు లేకపోయెననియు, తనబిల్లు ఈలోపము తీర్చునని యు అయన చెప్పెను.

ప్రభుత్వమువారు ప్రతిఘటించుచు యిట్టి బిల్లుకు అవసరము కలుగలేదని చెప్పిరి.

ప్రతిపాదనము నిరాకరింపబడెను. (అ. ప్రె.)

అహింస తాత్కాలికంగా విడిచితిమి

మదరాసు తమిళనాయకుల ప్రచారం

మదరాసు, ఆగస్టు 11:—

తమిళనాడు కాంగ్రెసుసంఘం యాజమాన్యమున నిన్న సాయంకాలము హైకోర్టుబీచివద్ద జరిగిన సభలో జరిగెను. తమిళరాష్ట్ర సంఘాధ్యక్షులు కె. కామరాజునాడారుగారు అధ్యక్షత వహించిరి.

పి. ఎం. ఆదికేశవులునాయకరుగారు ఉపన్యసించుచు పూనాలో అ. భా. కాం. సంఘముగా వించిన తీర్మానములకు బోధపరచుచు బ్రిటిషు ప్రభుత్వంవారు జర్మనీతో యుద్ధం చేయుచున్నారు గావున వారికి తోడ్పడుటకు దౌర్జన్యం విధానమే అవసరంగాని అహింసావిధానం పనికి రాదనియు, అందుచే అహింసావిధానం తాత్కాలికంగా విడిచితిమికాని స్వరాజ్యంకొరకు బ్రిటిషువారితో పోరాడుటకు సిద్ధమవుతున్నామనియు అహింసను పరిరక్షించుచున్నామనియు చెలిపిరి ప్రస్తుత క్లిష్టసమయమున బ్రిటిషుప్రభుత్వంవారు అతితేనివిలేటలు, రాజనీతి చూపుచు చిర్ణయము చేయవలసియున్నదనియు, ప్రజలందరు కాంగ్రెసునకు తోడ్పడినగాని బ్రిటిషుప్రభుత్వమువారు లొంగరనియు చెలిపిరి.

అధ్యక్షులు తమ ఉపన్యాసమునందు ఎక్కువమంది కాంగ్రెసుసభ్యులుగ చేరవలెనని హెచ్చరించిరి.

మదరాసు రిక్రూటుమెంటు ఉపసంఘం

మదరాసు, ఆగస్టు 10:—

మదరాసు యుద్ధసంఘంయొక్క రిక్రూటుమెంటు ఉపసంఘం నిన్న 3 గం. కోటలో సర్ కె వి. రెడ్డినాయుడుగారి అధ్యక్షతను సమావేశమయినది. ఈ రాష్ట్రమునందు, సైనికులను చేర్చుటకు గల అవకాశములన్నియు పూర్తిగ వినియోగింపబడలేదని యీ సంఘమువారు తలంచిరి పంజాబు మున్నగు రాష్ట్రములలో ఎంతమంది సైన్యమునందు చేరుచున్నారో యీ రాష్ట్రమునందుగూడ అంతమంది చేరవలెనని యీ సంఘమువారు తలంచుచున్నారు. అంతే కాక, ఆధునిక సైన్యమునందు యంత్రసాధనాలు ఎక్కువ యుండుటలు. గావున వాటి నుపయోగించుటకు ఎక్కువ విద్యావంతులను తెలివైనవారు సైనికు లుండవలెను. కావున, మదరాసు అదినుండియు తెలివితేటలకు చేర్చవలసినపనుట చేతనే సైన్యంలో ఎక్కువమంది మదరాసువారు చేరవలెనని యీ సంఘంవారు భావించుచున్నారు.

సంఘసభలో యీదిగువ తీర్మానములు గావించబడెను:—

(1) మెకానికులు, వడ్రంగులు, ఇటికలపనివారు, మోటారుడ్రైవరులు మున్నగువారు ఎందరు మాకు సెలలో కావాలో తెలిసికొనుటకు మిలిటరీ అధికారులకు వ్రాయవలెను.

(2) పైవృత్తులవారిని తగినంతమందిని కర్మాగారములలోను, కంపెనీలయందు ఫాక్టరీలయందు చేర్చుకొని శిక్షణ మొసగుటకు తగిన స్కీము కనిపెట్టి, అందుకు ధనసహాయము ప్రభుత్వమువారు చేయవలెనని కోరదగినదైనది.

(3) విభిన్న కంపెనీల కర్మాగారములందు పనివారు పైవృత్తులవారు సైనికోద్యోగములకు పోయినపుడు వారికి ప్రాతఉద్యోగములందు హక్కు కోల్పోకుండ నుంచవలెనని కంపెనీల యజమానులకు ప్రభుత్వమువారు వ్రాయవలసినదిగా కోరబడిరి.

మదరాసు గవర్నరువారి యుద్ధనిధి

మొత్తం రూ 14 లక్షలు దాటెను

మదరాసు, ఆగస్టు 10:—

సైనికనిధికి ఆగస్టు 9 పూర్వము చేరిన చందాల మొత్తం రూ 1886190-9-8 ఆగస్టు 9 - వ తేదీని ఆయా జిల్లాలందు వసూలైన పూర్తి చందాల మొత్తము లివి.

మదరాసు రూ 253-12-6 బళ్లారి జిల్లా రూ 601. చెంగల్పట్టు జిల్లా రూ 633 కోయంబత్తూరు జిల్లా రూ 8546-5-0. తూర్పు గోదావరి జిల్లా యుద్ధకమిటీ ద్వారా రూ 2708-8-4. నెల్లూరు రూ 155. గుంటూరు జిల్లా రూ 305. కృష్ణాజిల్లా రూ 110-12-0. ఏలూరు జిల్లా రూ 4440-10-7. మలబారు జిల్లా రూ 172-9-0. నీలగిరి జిల్లా రూ 2-12 0. ఉత్తర ఆర్కాడు జిల్లా రూ 104.5-0. రామ్నాడు జిల్లా రూ 11-0-0. సేలం జిల్లా రూ 2653 దక్షిణ ఆర్కాడు జిల్లా రూ 105. తంజావూరు జిల్లా రూ 1000-1-6 తిరువల్లేలి జిల్లా రూ 1986-8-0 తిరుచునాపల్లి జిల్లా రూ 193.8-0. పశ్చిమ గోదావరి జిల్లా రూ 1167-15 0. మొత్తము రూ 1450251-2-8.

మదరాసులో జర్మనుల అరెస్టు

మదరాసు, ఆగస్టు 13:—

మదరాసు పోలీసువారు నిన్నగల 16 గురు జర్మనులను అరెస్టుచేసిరి.

మద్రాసులో భిక్షుకసమస్య

మద్రాసు సివిక్ ఫెడరేషనువారు లెక్కలుతీయు యత్నం

చెన్నపురి, ఆగస్టు 10:—

ఎం. కె. ఆర్మ్యంగారి అధ్యక్షతను నిన్న సాయంత్రము మద్రాసు సివిక్ ఫెడరేషనువారు సమావేశమై భిక్షుకుల లెక్కలు తీయుటకు ప్రశ్నావళి తయారుచేసిరి. ఇందుకు సంఘసేవకులు, కాలేజి విద్యార్థులు, బాయ్స్ స్కౌట్ దళములు తోడ్పడగోరిరి. వి. ఎం. ఘటికాచలంగారు ఈ సందర్భమున ప్రభుత్వము అధికారులతోపాటు సంఘమును నియమించవలెననియు, కోఆపరేటివ్ సంఘ రిజిస్ట్రారు దానికి కార్యదర్శిగ నుండవలెననియు దేవాదాయ్యమునగల భిక్షుకులకు పనిగల్పించు గృహము లేర్పరచవలెనని చెప్పిరి.

మేయరు గౌరవము

మదరాసు, ఆగస్టు 10:—

మదరాసు కార్పొరేషను మేయరుగని "వర్షిపుపులు మేయరు" అని సంబోధించవలసినదిగా కార్పొరేషనులో కొంతకాలంక్రిందట తీర్మానించబడెను. కార్పొరేషను సభ్యులు ఎట్లు పిలచినను, కార్పొరేషనువ్రాతలలో ఎట్లువ్రాసుకొన్నను, ప్రభుత్వంవారివ్రాతలలో మాత్రము "మిస్టరు మేయరనే" వ్రాయుచుందురుగాని, వర్షిపుపులు మేయరు అని వ్రాయవలసిన అగత్యం కనబడదని ప్రభుత్వంవారు కార్పొరేషనుకు తెలియజేసినట్లుగ తెలియుచున్నది.

మదరాసు వ్యవసాయ ఋణ నివారణ చట్టం

మదరాసు, ఆగస్టు 9: —

మదరాసు వ్యవసాయదారుల ఋణనివారణ చట్టం (1938) యీ జూను ఆఖరుతో అంతమయ్యే మూడుమాసములందును గత 28 నెలలలోను ఎట్లు నిర్వహింపబడినది యీదిగువ తెలుపబడెను. కోర్టులకు రాకుండ యితరత్ర పరిష్కరింపబడిన కేసులు యిందు చేర్చబడలేదు:—

(1) 8, 9, 13, 18, 19, 21 సెక్షనుల ప్రకారం పరిష్కరింపబడిన దరఖాస్తులలో ఋణ మొత్తం గత మూడుమాసాలలో రూ 18,87,347-15-3. గత 28 నెలలలో రూ 5,08,41,258-8-10.

(2) తగ్గింపబడిన తరువాత మొత్తం గత 3 మాసాలలో రూ 9,97,905-4-2, 28 మాసాలలో రూ 2,65,50,783-15 7.

(3) పరిష్కారంలో తగ్గించబడిన మొత్తం గత 3 మాసాలలో రూ 8,89,442-11-1. 28 మాసాలలో రూ 2,42,90,521-9-3.

(4) మొదట ఋణాలకు తగ్గింపబడినదానికి తేడా నూటికి 47.1 చొప్పున 47.8 చొప్పున కలదు.

(5) గత 3 మాసాలలో 4470 కేసులు గత 28 మాసాలలో 1,37,260 కేసులు పరిష్కరింపబడినవి.

(6) గత 3 మాసాలలో మిగిలియున్న కేసులు 7,921, గత 28 మాసాలలో 7,921.

గుంటూరు - మాచెర్ల సెక్షన్

అమితవర్షంతో రైల్వేలైనులో గండ్లు

గురజాల, ఆగస్టు 9:—

రాత్రికురిసిన వర్షపుధారల వల్ల గుంటూరు-మాచెర్ల సెక్షన్‌లోని బెల్లంకొండ-పిడుగురాళ్ల స్టేషనుల మధ్య రయిల్వేలైను రెండుమూడుచోట్ల గండ్లు పడి చెడిపోయినది. అందువల్ల గురజాలనుండి ఉదయము ఐదుగంటలకు బయలుదేరివెళ్లిన రైలు ఇక్కడకు ఇరువదియొక్క మైళ్లదూరములోనున్న పిడుగురాళ్ల వెళ్లి అక్కడ నిలిచిపోయినది. గుంటూరునుండి ఉదయము ఏడు గంటలకు బయలుదేరివచ్చిన రైలు బెల్లంకొండ స్టేషనువద్ద నిలిచిపోయినది. రయిల్వేఅధికారులు లైనుబాగు చేసినపిదప బండ్లు యథాప్రకారముగా నడిచినవి. ఇచ్చట కు రోజు 11 గంటలకు తపాలాలు తీసుకొనివచ్చు రైలు సాయంత్రం 2½ గంటలకు వచ్చినది. బెల్లంకొండ పిడుగురాళ్ల స్టేషనులమధ్య మార్గము ఎనిమిదిమైళ్లు. (స్వ వి.)

రాజంపేట

ఒకయువకుని అకస్మాన్మరణము

రాజంపేట, ఆగస్టు 9:—

ఈయూరి పమిపాడు దుండు ఉప్పరపల్లి నివాసియగు కొమ్మూరి పిచ్చయ్య యనునాతడు రైలుస్టేషనుచేరువ నుండు శిచ్చుమ్మ చెఱువు నందలి నీటిని పొలమునకు పారి చుకొనుటకయి వెళ్లి తూము తెరవబోయి నీటిలో బడి నీటి వేగమువలన తూములో దూరి మరణించె నని తెలియుచున్నది.

అతనికి భార్య, ఇరువురు బిడ్డలు గలరు. మిక్కిలి బీదవాడు. (స్వ. వి.)

ఇంగ్లాండులో ప్రజాదాయముల నిల్వ

యుద్ధఋణనిధికి సమర్పించుట

లండను, ఆగస్టు 9:—

ఇంగ్లాండులోని ప్రజలు తమ సంపాదనలో నిల్వచేసిన పైకములను నిల్వచేయుటకును ఆ నిల్వచేసిన మొత్తమును ప్రభుత్వంవారికి యుద్ధఋణమునకై యిచ్చి యుద్ధఋణపత్రములను తీసికొనుటకును ప్రజలను ప్రబోధించుటకై దేశమంతటను కమిటీలు ఏర్పాటుచేయబడెను. ఈ కమిటీల కన్నింటికిని ప్రెసిడెంటగు సర్ రాబర్టు కిండర్స్లీగారు యిట్లు చెప్పిరి:—

ఒక్కొక్కయుద్ధసేవింగ్సుపత్రము 15 షిల్లింగుల విలువగలదైయున్నది. జూలై నెలాఖరుకు 1310 లక్షలపౌనుల మొత్తంవరకు యీ సేవింగ్స సర్టిఫికేట్లలో వినియోగింపబడెను. ఈ కమిటీ ప్రెసిడెంటుగను నేను జీతం లేకుండా గౌరవార్థం పని చేయుచున్నాను. 2,50 వేలమంది యీయుద్యమంలో చేరి ఉచితంగా పనిచేయుచున్నారు 150 వేల కమిటీలు సంఘములుగా ఏర్పడి పనిచేయుచున్నవి. మొత్తం 1 కోటి మెంబర్లు యీ యుద్యమంలో చేరియున్నారు. 120 లక్షల పోస్టాఫీసు సేవింగ్సుఖాతాలు కలవు. 30 లక్షల ట్రస్టీ సేవింగ్సు బ్యాంకు ఖాతాలుకలవు. ఇదంతా స్వల్పార్జనపరుని ద్రవ్యమును సమకూర్చుట కొరకైన ప్రయత్నమే." (రూటరు)

ఇంగ్లాండులో 3 లక్షల ఇంజనీర్లు

యుద్ధావసరకార్యాలకై నియమింపబడెదరు

లండను, ఆగస్టు 9:—

ఇంతవరకును ప్రభుత్వమువారి యుద్ధావసరకార్యాలకై పనిచేయకుండా ఉన్నటువంటి ఇంజనీర్లు చాలామంది యింగ్లాండులో కలరు. అట్టివారిపేర్లు నమోదుచేయబడెను. 3 లక్షల మంది, ప్రవీణులను పనివాండ్లుగూడా యుద్ధకర్మాగారములలో పనిచేయుటకై నిర్బంధ విధిగా ఆహ్వానింపబడగలరని తెలియుచున్నది. (రూటరు)

బ్రిటిషుమైనుస్వీపర్ల నష్టవివరములు

డన్కిర్కు ఖాళీచేయుకాలమందే ఎక్కువనష్టం

లండను, ఆగస్టు 9:—

నీటిలో మాటుపెట్టబడిన మందుగనులను ఎత్తివేసెడి బ్రిటిషుమైనుస్వీపర్లు 39 మాత్రమే యింతవరకు నష్టమైనవి. బ్రిటిషు నేవలు డన్కిర్కు నోటను ఖాళీచేసిన కాలమందు యీమైనుస్వీపర్లు ఎక్కువగానష్టమైనవి. గత అయిరోపాపంక్రామంలో మొత్తం 254 మైనుస్వీపర్లు బ్రిటిషువారికి నష్టమయ్యెను. సైనికులను మోసికొనిపోవ గల జర్మనువిమానములమీద మందుగనులనుతీసికొనివచ్చి జర్మనులు క్లయిడునది ముఖద్వారం లో మాటుపెట్టిరి. రెండు మందుగనులను వారు ఒక్క విమానంలో తీసికొని వచ్చిరి.

గత జూలై మాసమునందు జర్మనులు ఇంగ్లండులోని చిన్న రేవులలో కూడా మందుగనులను మాటుపెట్టుచున్నారు. బ్రిటిషు మైనుస్వీపర్లు యీమందుగనులను ఎత్తివేయుచున్నవి.

ఈ 1940 సం॥ ఆరంభములో దక్షిణాఫ్రికాలోని గుడ్‌హోపు అగ్రమువద్దను న్యూజిలాండు వద్దను మందుగనులు మాటుపెట్టబడెను ఒక శత్రువిమానం ప్రచ్ఛన్నంగా ఆ ప్రాంతాలలో తిరుగుచు ఆ మందుగనులను అచట మాటుపెట్టెనని యిప్పుడు తెలియవచ్చుచున్నది. (రూటరు)

బ్రహ్మాండమైన ఫిరంగిమోటార్లు

అమెరికా ప్రభుత్వం తయారుచేయించుచున్నది

వాషింగటను, ఆగస్టు 9:—

బ్రహ్మాండమైన ఫిరంగి మోటార్లను టాంకులను తయారుచేయవలసినదిగా అమెరికాప్రభుత్వం బెల్లెహెంటాంకు మోటివ్ కంపెనీవారికి ఆర్డరు యిచ్చెను.

ఒక్కొక్కటి 72 టన్నుల బరువు గలది. ఆ ఫిరంగిమోటార్లమీద 75 మిల్లి మీటర్ల మూతి గల ఫిరంగు లుంచబడును. (రూ)

జిబ్రాల్టరురేవు: బ్రిటిషురక్షణ ఏర్పాట్లు

జిబ్రాల్టరు, ఆగస్టు 9:—

ఇంతవరకు జిబ్రాల్టరు రేవుమీదకు ఇటాలియను విమానాలు మూడుగురు దాడివచ్చలేకపోగా కించిత్తయినను నష్టం కలుగలేదు. ఇటలి బ్రిటిషువారు అందుకుగను పంపివేయబడిరి. జిబ్రాల్టరువద్ద పెద్దకొండగుహ. ఇది ఇటలి బ్రిటిషువేలకు ప్రబలదుర్గముగా అజేయముగానున్నది. (రూటర్)

అమ్మకమునకు లేక కిరాయికి

పునర్నిర్మితమైన ఆర్. సి. ఏ. మరియు సింక్లైక్స్ పోర్టబుల్ సెట్లు.

ఆర్. సి. ఏ., పి. జి. 31 థియేటర్ మోడల్సు, జెనరేటింగ్ సెట్లు.

గ్యాలరీలు, కావిన్, మిగతా సినిమా పరికరములు.

దిగువ విలాసమునకు వ్రాయండి:

చమేరియా టాకీ డిస్ట్రిబ్యూటర్స్,
మదరాసు. తిరుచినాపల్లి. రాజమండ్రి.

ఫ్రాన్సు కాలనీల ప్రజలలో అసంతృప్తి

న్యూ హెబ్రిడీస్ కాలనీప్రజలు జెనరలు డిగాలిపక్షము చేరుట

లండను, ఆగస్టు, 9:—

న్యూహెబ్రిడీస్ అను ఫ్రాన్సుకాలనీ ప్రజలు జెనరలు డిగాలిగారి పక్షమున చేరి యుద్ధమును సాగింపనిశ్చయించుకొనిరి. ప్రజలనిర్ణయమును ఈ కాలనీ కమీషనరు సాటటుగారు జెనరలు గారికి తంతిద్వారా తెలియపరచిరి.

న్యూహెబ్రిడీస్ ప్రజలను అభినందించుచు అనుకూలమగు సమయము రాగానే సేనలను ఆయుధములను పంపుటకు సిద్ధముగ నుండవలయునని కోరుచు జెనరలు గాలిగారు ప్రత్యుత్తరమంపిరి. ఫ్రాన్సుకాలనీలన్నిటిలోను న్యూహెబ్రిడీస్ చిన్నదయినను ఈ కాలనీనుండి ఫ్రాన్సుకు ప్రతి సంవత్సరము కొన్నిలక్షల టన్నులవార, ప్రత్తి కొనుగోలు చేసి ఎసుమతియగుచున్నదనియు, ఇకమీద ఈ సరకంతయూ బ్రిటనుకు పంపబడుననియు, ఈ విషయమునందు ఈ కాలనీల ప్రజల నిర్ణయముమీద ప్రాముఖ్యమైన దనియు న్యూహెబ్రిడీస్‌కు ప్రక్కగనున్న న్యూకెలెడోనియాకాలనీ ప్రజలు కూడ త్వరలోనే జెనరలుగారి పక్షమునచేర నుద్దేశించుచున్నారని లండను ప్రముఖుల అభిప్రాయము తెలుపుచున్నారు.

మొరాకో ప్రజల అసంతృప్తి

మాడ్రిడు, ఆగస్టు 9:—

ఆఫ్రికాలోని ఫ్రాన్సు మొరాకో ప్రజలలో పెచ్చేమ ప్రభుత్వము పట్ల అసంతృప్తి అధికముగ వ్యాపించుచున్నదనియు జెనరలు గాలిగారి సందేశములను ప్రజలు శ్రద్ధతో వినుచున్నారనియు ఎస్పాన్ పత్రిక కాపబ్లాంక్ విలేఖరి తెలుపుచున్నాడు.

ఫ్రాంకో బావమరదికి హోదాగారి సత్కారము

సూనరుగారు స్పెయిను స్వదేశ వ్యవహార మంత్రి

మాడ్రిడు, ఆగస్టు 9: —

స్పెయినుదేశ వ్యవహారమంత్రియగు ఫ్రాంకోయొక్క బావమరదియగు సెనెరు సెరానో సూనరుగారికి స్పెయినులోని బ్రిటిషు రాయబారియగు సర్ సామ్యూల్ హోరుగారు సన్మాన పత్కారము చేసిరి. బ్రిటిషురాయబారి కార్యాలయమునకు వారు విచ్చేయుట కిదియే మొదటిపర్యాయము. (రూటరు)

జర్మనికి రుమేనియా గోధుమలు

రుమేనియా జర్మనీలకు ఒడంబడిక

లండను, ఆగస్టు 9:—

రుమేనియా నుండి గోధుమలను జర్మనికి ఎగుమతి చేయుటకై రెండు ప్రభుత్వములు ఒక ఒడంబడిక గావించుకొనినవియు, నిన్నటి దినము బుకారెస్టులో ఉభయరాజ్యముల ప్రతినిధులు ఈ ఒడంబడికపై సంతకములు చేసిరనియు బెర్లిను వైరులెసుద్వారా ఒకవార్త ప్రకటింపబడినది.

స్వీడనునావ మునిగిపోవుట

లండను, ఆగస్టు 9: —

1500 టన్నుల ప్రమాణముగల ఆటాస్ అను స్వీడనునావ పరశులతో బ్రిటను రేవు నుండి స్వీడనుకు పోవుచుండ మార్గమధ్యమున టార్పెడో ప్రయోగము వల్ల మునిగి పోయినది. ఒక ప్రయాణికుడు మాత్రము మరణించెను. ఇతర ప్రయాణికులు నావికులు ఎట్టి ప్రమాదము లేక ఒడ్డుచేరిరి.

లక్సెంబర్గు పీఠములకు జర్మనిచీఫ్లు

లండను, ఆగస్టు 9:—

లక్సెంబర్గులోని పీఠములన్నిటికి జర్మని అధికారులు జర్మని పేరులు పెట్టుచున్నారు. స్వాతంత్ర్యపు గోడు 'అనాల్సు హిట్లరుపీఠిక' మార్చబడినది.

ఆంధ్రపత్రిక

1940 నం॥ ఆగస్టు 11 తేది ఆదివారము

బ్రిటిషు విమానదాడులు

హిట్లరు ప్రగల్భాలు

జర్మనీపై తీవ్రమగు విమానదాడి

విమానాశ్రయములు, కర్మాగారములు నాశనం చేయబడినవి

గుర్నెసీ, లడువిగుషాఫెను, పీరూరులందు చాలనష్టము కలిగెను

లండను, ఆగస్టు 10:—

విమాన శాఖవారు యిట్లు ప్రకటించిరి:—

నిన్న మధ్యాహ్నము రాయలు విమానదళం వారు శత్రువు లాక్రమించిన విమానాశ్రయముల పైని బాంబులు, మరఫిరంగులు ప్రేల్చి చాల నష్టం కలిగించిరి. సాయంకాలంకూడ తీరపు పైనక విమానాలు తిరిగి దాడి సాగించినవి. విమానాల పెడులు కాల్చివేయబడినవి. లడువిగుషాఫెను కాలోను అందున్న మందుగుండు కర్మాగారములనే నిన్నరాత్రి విమానాలు గురిచేసి కొట్టినవి.

మీడియం బాంబరు విమానంలోని ఒకవైమానికుడు ఫ్రాంసులో ఒకచోటికిపోయి దాడి సలుపలేదు. నిరోధింపబడుటచే వేరొకతావును వెదకుచు గుర్నెసీ దీవిపై నెగిరెను. సుమారు 40 లేక 50 ఫైటరు విమానాలు, సైన్యం రవాణా విమానాలు అచట అనుపడగనే బాంబులువేసెను. ఒకటి పెద్ద సైన్యం రవాణా విమానంపై పడుట గాంచెను. తక్కినవి విమానాల పెడ్డులపై పడినవి. అంతట వైమానికుడు దిగువగ ఎగురుచు విమానాశ్రయం చుట్టు అమర్చబడియున్న ఫిరంగిస్థానాలను గురిచేసి మరఫిరంగి ప్రేల్చెను.

సాయంకాలం దాడియందు బ్రిటిషువైమానికులు స్వల్పగడువులతో మూడుసారులు కెరటములవలె పడి, బరువైన బాంబులు, మంటల బాంబులు పడవేయగా, దిగువ పెక్కు మంటలెగసెను. నాజీవిమానాలు దిగువ స్పష్టంగా కనబడుతూఉంటే, వేరొకసారి బాంబులువేసిరి. వారాచోటు వదలినపుడు అంతా మంటలమయంగా నుండెను.

ఫ్లషింగుపై విమానాలు దాడి సలిపినపుడు చమురు టాంకులు కాలిపోవుట వెన్నెలలో స్పష్టంగా అగుపడెను. పెద్దప్రేలుడు, చాల మంటలు అగుపడెను.

నౌకాదళవిమానాలను చెడగొట్టుట

బ్రెస్టుచేరువను నీటివిమానాలందేచోట ఒక బాంబరువిమానం ఆకస్మాత్తుగ బాంబులువేసెను. 12 నీటివిమానాలు దగ్గరదగ్గరనున్నచోట చాల బాంబులువేసెను. విమానాలనుండి పొగ వచ్చుచుండెను.

కొలోనుపై 15 టన్నుల బాంబులు

కొలోను, లడువిగుషాఫెనులపై బ్రిటిషువిమానాలు దాడిసలిపి, కొలోనుపై రాత్రి 10-45 గ. దాడి ప్రారంభించి అర్ధరాత్రివరకు అచటి మందుగుండు కర్మాగారముపై 15 టన్నుల పెద్ద ప్రేలుడు బాంబులను పడవైచెను. పొవుగంటలాగే దిగువ కర్మాగారంలో మంటలలేచి, అన్ని భవనాలు స్పష్టంగా అగుపడుటచే తరువాత దాడి స్పష్టమయ్యెను. ఒకవిమానం మందుగుండుకర్మాగారంపై పెద్దబాంబులు వేయగానే తెల్లనిమంటలులేచి తరువాత పెద్ద ప్రేలుడు వినబడెను.

తూర్పుకొనలందు గూడ మంటలులేచి, అనేక ప్రేలుడుశబ్దములు వినబడినవని యితరవైమానికులు దెలిపిరి.

లడ్వువిగుషాఫెనుపై వరుసగా అర్ధగంటసేపు బాంబులుపడి అనేకమంటలు లేచినవి. ఆవరణ అంతా అనేక బాంబులు పడుటచే తోరణాలవలె మంటలగుపడి ప్రేలుడు శబ్దం, తరుచు వినబడుచునే యుండెను.

జర్మనీలో మార్గములు చెడుట

రూరులో రైలుమార్గములపై దాడిసలిపినందున హామ్, సోయస్టు రూర్టు హాఫెనులందు అనేకమంట లెగసినవి. జర్మనీ, హాలెండులందు విమానాశ్రయములు మామూలు ప్రకారం గురియైనవి. ఆంస్టరుడం విమానాశ్రయమున స్పిఫోలు నందు వరుసగా బాంబులు వేయబడి మంటలు లేచినవి. ట్రియరువద్ద వేరొక విమానాశ్రయమునందు శత్రువుల విమానాలు బయలుదేరుచుండగ అనేకబాంబులు దారికడ్డముగ వేయబడినవి. గ్లిజి, ఎర్లు, మంస్టరు విమానాశ్రయములపైని, డచి విమానాశ్రయమున ఇన్లోయందు చాల దిగువనుండి అనేకం బాంబులు వేయబడెను.

బ్రిటిషువిమానాలన్ని సురక్షితంగా యిల్లు చేరినవి. ఆంసనందు తణికీకై పోయినవిమానం ఒకటి తిరిగి రాలేదు.

రాజప్రతినిధి సంభాషణలు

కె. ఎం. మున్షీగారి నాహ్వానించుట

బొంబాయి, ఆగస్టు 10:—

తనతో సంభాషించడానికి రాజప్రతినిధి భారతనాయకులలో చాలమందిని మళ్లీ ఆహ్వానిస్తున్నాడు. బొంబాయి కాంగ్రెసు ప్రధాన నాయకులలో ఒకరైన కె ఎం. మున్షీగారికి కూడా ఆహ్వానం వచ్చింది. మున్షీగారు యీ నెల 14 వ తేదీని బొంబాయిలో రాజప్రతినిధితో మాట్లాడుతారు. (అ. ప్రె)

పండిత జవహరలాలు

అలహాబాదు, ఆగస్టు 10:—

పండిత జవహరలాలు నెహూగారు రేపు యిక్కడినుంచి కాన్పూరు వెళతారు. అక్కడినుంచి లక్నో వెళతారు. లక్నోలో యీ నెల 18 వ తేదీనుంచి రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘసభలు జరుగుతాయి. లక్నోనుంచి జవహరలాలుగారు కాశీవెళ్లి అక్కడ 2 రోజులుంటారు. అక్కడినుంచి అలహాబాదు వస్తారు. భారత కాంగ్రెసు కార్యసంఘసభ నిమిత్తం అలహాబాదునుంచి వార్ధా వెళతారు. (అ. ప్రె)

భారతదేశములో క్రొత్తపన్నులు

త్వరలో విధింపబడనుండుట

యుద్ధమునకు ఇండియాప్రభుత్వ సన్నాహములు

(మా ప్రత్యేక విలేఖరి)

సిమ్లా, ఆగస్టు 10 —

భారత ప్రభుత్వమువారు జారీచేసిన యుద్ధబుణములకు గతవారమున గొప్ప మొత్తము లభించియుండుటచే నవంబరులో ప్రారంభమగు భారతశాసనసభలో ప్రత్యేక బడ్జెటు ప్రవేశపెట్టు నవసర మండకపోవచ్చును. ఇందుకై లభించిన ద్రవ్యములో చాలాభాగము ప్రాత బుణముల మార్పిడివలన వచ్చినవేయైనను ఒకమాసములోగా యుద్ధమునకు కావలసిన అధికవ్యయమునకు సరిపోవుద్రవ్యము లభింపవచ్చును. బుణపత్రములవల్ల కావలసినంతధనము లభించుటవలన యుద్ధవ్యయమునకు క్రొత్తపన్నులు విధింపబడవని అర్థము కాదు. ఇటీవల కేంద్ర భారతశాసనసభలో ఐరోపియ సభ్యుడగు జేమ్సుగారు సూచించినట్లు క్రొత్తపన్నులు త్వరలోనే విధింపబడును. ప్రత్యేక యుద్ధబడ్జెటు విషయమై నిర్ణయము ఒకటి రెండుమాసము అయినతరువాతగాని జరుగదు.

ఇది యిట్లుండగా పంజాబురాష్ట్రమునందలి ఇండియన్ సివిల్ సర్వీసు ఉద్యోగులు విచ్ఛికముగా యుద్ధమునకు విరాళము లిచ్చు విషయమును విచారించిరని తెలియుచున్నది. యుద్ధసమయములో తమ జీతములను తగ్గించుకొనుటకు వారు సూచన గావించియుండినచో బాగుండెడిది. కాని వారు నెలకొకరోజుజీతమును యుద్ధనిధి కిచ్చివేయుటకు యిష్టము జూపిరని తెలియుచున్నది. సివిల్ డిపార్టుమెంట్లలో అనవసరఖర్చుకు తాము సహింపమనియు, ఖర్చు తగ్గింపవలెనని తాము కోరుదుమనియు జేమ్సుగారు చెప్పియుండెను. చాల డిపార్టులలో క్రొత్తవారసీకులు చేర్చుకొనబడిరి. యుద్ధము ప్రారంభమైనతరువాత చాలమంది క్రొత్తఅధికారులు నియమింపబడిరి. ఇందువలన ఖర్చు అధికమయినది. కాని అవసరమా కాదా యని బాగా పరిశీలించినమీదటనే ఫైనాన్సు డిపార్టుమెంటువారు క్రొత్తవారికి అనుమతించిరని చెప్పబడుచున్నది. ఏదియెట్లున్నను క్రొత్తపన్నులకు ప్రజలు సిద్ధముగా నుండవలెను. (తంతి)

కాంగ్రెసుమహాసభ

పరజాబులో జరుపగోరుట

లాహోరు, ఆగస్టు 10:—

ఈవార్త యిక్కడ పంజాబు రాష్ట్రీయ కాంగ్రెసుసంఘసభ జరిగింది. మియాసుఇష్టికరుద్దీనుగారధ్యక్షతవహించారు. భారతకాంగ్రెసు మహాసభను పంజాబులో జరిపి భారమును వహించడానికి సభవారు నిశ్చయించారు. పంజాబులో రాజకీయబర్కగుల అరెస్టులకు అసమ్మతిని తెలిపారు. సభకు కార్యసంఘసభ్యులు 12 మంది వచ్చారు. (అ. ప్రె)



మదరాసు విశ్వవిద్యాలయ పట్టప్రదానోత్సవం నిన్న సాయంకాలం గవర్నరు అధ్యక్షతను జరిగెను.

హిందూమహాసభ వర్కింగు కమిటీ

రాజప్రతినిధి ప్రకటనపై చర్చ

అసంతృప్తికరమని అందరు నంగీకరించుట

నాగపూరు, ఆగస్టు 10:—

అఖిలభారత హిందూమహాకార్యనిర్వాహక వర్గము నేటిఉదయం డాక్టరు బి. ఎస్. మూంజీగారి యధ్యక్షతను యిచ్చట సమావేశమయ్యెను. సుస్థిరగా నుండుటచే సభాధ్యక్షుడు శ్రీ వినాయక దామోదర సవర్కారుగారు బొంబాయి నుండి సభకు రాజాలకపోయిరి. సభ్యులుగాక కొందరు మహాశయులు ప్రత్యేకాహ్వానముపై సభకువచ్చియుండిరి. ఆంధ్రహిందూసభి పక్షమున శ్రీ సుబ్బడిదల వెంకటసుబ్బారావుగారుగూడ సభలో పాల్గొనిరి. మైసూరు మహారాజుగారి నిర్యాణమునకును, రాష్ట్రీయస్వయంసేవక సంఘ స్థాపకప్రచారకుడగు డాక్టరు కే. బి. హెడ్గేవారుగారి మరణమునకును, హిందూమహాసభ, కార్యదర్శి శ్రీ జె. పి. వర్మగారి మరణమునకును సభవారు సంతాపము దెలిపిరి.

రాజప్రతినిధి ప్రకటనముపై చర్చ

రాజప్రతినిధి ప్రకటనమును సభవారు చర్చించిరి. రోజంతయు చర్చజరిగినను సభవారు నిర్ణయము గావింపలేదు. ఐనను రాజప్రతినిధి ప్రకటనము హిందూసభవారికోర్కెలకు చాలకొరవడియున్నదని కమిటీలో నన్నిగ్రూపులవారును అంగీకరించినట్లు తెలియుచున్నది రేపు ఉదయం సభ తిరిగి సమావేశమగునప్పుడు సభవారి వైఖరి రూపము దాల్చగలదనితలపబడుచున్నది. భారతజాతీయజీవనములో హిందూసభవారి స్థానమును రాజప్రతినిధి తీర్మానములో నంగీకరించుచున్నదనియు, పొయినవిషయములలో ప్రభుత్వమువారికి తోడ్పడి, పిలుతలేనివిషయములలో తోడ్పాటు నిరాకరించు పద్ధతి అనగా నెస్పోన్సు కోఆపరేషనును సభవారు గానిపవలెననియు సభలో కొందరు తలచుచున్నారు. రాజప్రతినిధి ప్రకటన మైనారిటీల హక్కులకు అనవసర ప్రాముఖ్య మీయనుచున్నదనియు, మెజారిటీ సంఘముయొక్క హక్కులు నిర్లక్ష్యముతో చూడబడవని వాగ్దాన మొసంగబడు వరకు మహాసభవారు రాజప్రతినిధి సూచనను అంగీకరింపరాదనియు, మరియొక గ్రూపువారు తలచుచున్నారు. ఈ రెండు అభిప్రాయములతో భేదించు మరికొందరు 'హిందూసభవారి అశయము సంపూర్ణ స్వాతంత్ర్యము, అధినివేశ ప్రతిపత్తి యిత్తునని వాగ్దానము చేసినంతమాత్రమున సభవారు సంతృప్తిపొందరాదు' అని తలచుచున్నారు.

బెంగాల్ విషయమై తీర్మానము

ప్రస్తుత బెంగాల్ మంత్రివర్గమువారు హిందువులకు ప్రతికూలురు పక్షపాతులను అభిప్రాయపడుచుండుటవలన బెంగాలులో నేర్పడిన విషమస్థితికి ఆందోళన, దుఃఖము వెలిబుచ్చుచు సభవారొక తీర్మానము నామోదించిరి. హిందువులకు ప్రతికూలముగా నమలంబింపబడిన చర్యలనన్నిటిని ఉపసంహరించుకొనవలెనని సభవారు కోరిరి. తమహక్కులను, క్షేమమును రక్షించుకొనుటకు బెంగాల్ హిందువులు గావించుచున్న ప్రయత్నములకు సభవారు పూర్ణభూతిదాయకము అవసరమైనచో బెంగాల్ పోరాటమును అఖిలభారత పోరాటముగా జేయుటకు వాగ్దానము చేసిరి. బెంగాల్ శాసనసభలో హిందువులకు ప్రతికూలమగు శాసనములను ప్రవేశపెట్టకుండ రాజప్రతినిధిని, బెంగాల్ గవర్నరు చర్యలు గైకొనవలెనని సభవారు కోరిరి.

హిందూమహాసభ వర్కింగు కమిటీ

రాజప్రతినిధి ప్రకటనపై చర్చ

అసంతృప్తికరమని అందరు నంగీకరించుట

నాగపూరు, ఆగస్టు 10:—

అఖిలభారత హిందూమహాకార్యనిర్వాహక వర్గము నేటిఉదయం డాక్టరు బి. ఎస్. మూంజీగారి యధ్యక్షతను యిచ్చట సమావేశమయ్యెను. సుస్థిరగా నుండుటచే సభాధ్యక్షుడు శ్రీ వినాయక దామోదర సవర్కారుగారు బొంబాయి నుండి సభకు రాజాలకపోయిరి. సభ్యులుగాక కొందరు మహాశయులు ప్రత్యేకాహ్వానముపై సభకువచ్చియుండిరి. ఆంధ్రహిందూసభి పక్షమున శ్రీ సుబ్బడిదల వెంకటసుబ్బారావుగారుగూడ సభలో పాల్గొనిరి. మైసూరు మహారాజుగారి నిర్యాణమునకును, రాష్ట్రీయస్వయంసేవక సంఘ స్థాపకప్రచారకుడగు డాక్టరు కే. బి. హెడ్గేవారుగారి మరణమునకును, హిందూమహాసభ, కార్యదర్శి శ్రీ జె. పి. వర్మగారి మరణమునకును సభవారు సంతాపము దెలిపిరి.

రాజప్రతినిధి ప్రకటనముపై చర్చ

రాజప్రతినిధి ప్రకటనమును సభవారు చర్చించిరి. రోజంతయు చర్చజరిగినను సభవారు నిర్ణయము గావింపలేదు. ఐనను రాజప్రతినిధి ప్రకటనము హిందూసభవారికోర్కెలకు చాలకొరవడియున్నదని కమిటీలో నన్నిగ్రూపులవారును అంగీకరించినట్లు తెలియుచున్నది రేపు ఉదయం సభ తిరిగి సమావేశమగునప్పుడు సభవారి వైఖరి రూపము దాల్చగలదనితలపబడుచున్నది. భారతజాతీయజీవనములో హిందూసభవారి స్థానమును రాజప్రతినిధి తీర్మానములో నంగీకరించుచున్నదనియు, పొయినవిషయములలో ప్రభుత్వమువారికి తోడ్పడి, పిలుతలేనివిషయములలో తోడ్పాటు నిరాకరించు పద్ధతి అనగా నెస్పోన్సు కోఆపరేషనును సభవారు గానిపవలెననియు సభలో కొందరు తలచుచున్నారు. రాజప్రతినిధి ప్రకటన మైనారిటీల హక్కులకు అనవసర ప్రాముఖ్య మీయనుచున్నదనియు, మెజారిటీ సంఘముయొక్క హక్కులు నిర్లక్ష్యముతో చూడబడవని వాగ్దాన మొసంగబడు వరకు మహాసభవారు రాజప్రతినిధి సూచనను అంగీకరింపరాదనియు, మరియొక గ్రూపువారు తలచుచున్నారు. ఈ రెండు అభిప్రాయములతో భేదించు మరికొందరు 'హిందూసభవారి అశయము సంపూర్ణ స్వాతంత్ర్యము, అధినివేశ ప్రతిపత్తి యిత్తునని వాగ్దానము చేసినంతమాత్రమున సభవారు సంతృప్తిపొందరాదు' అని తలచుచున్నారు.

బెంగాల్ విషయమై తీర్మానము

ప్రస్తుత బెంగాల్ మంత్రివర్గమువారు హిందువులకు ప్రతికూలురు పక్షపాతులను అభిప్రాయపడుచుండుటవలన బెంగాలులో నేర్పడిన విషమస్థితికి ఆందోళన, దుఃఖము వెలిబుచ్చుచు సభవారొక తీర్మానము నామోదించిరి. హిందువులకు ప్రతికూలముగా నమలంబింపబడిన చర్యలనన్నిటిని ఉపసంహరించుకొనవలెనని సభవారు కోరిరి. తమహక్కులను, క్షేమమును రక్షించుకొనుటకు బెంగాల్ హిందువులు గావించుచున్న ప్రయత్నములకు సభవారు పూర్ణభూతిదాయకము అవసరమైనచో బెంగాల్ పోరాటమును అఖిలభారత పోరాటముగా జేయుటకు వాగ్దానము చేసిరి. బెంగాల్ శాసనసభలో హిందువులకు ప్రతికూలమగు శాసనములను ప్రవేశపెట్టకుండ రాజప్రతినిధిని, బెంగాల్ గవర్నరు చర్యలు గైకొనవలెనని సభవారు కోరిరి.

పూండి రిజర్వాయరు స్కీము ప్రారంభోత్సవం జరిపిన పిదప, గవర్నరుగారు దూరాన ఉన్నసగటకొండ చూచుట. మేయరుగారు, గవర్నరుసతి, కమిషనరు పుల్లారెడ్డిగార్లు యిందుకలరు.

దక్షిణ ఆఫ్రికా భారతీయులు

(*)

జనరల్ స్మట్సుగారి ప్రకటన

భారతీయులకంటె సుఖవంతముగా నున్నారంట

బొంబాయి, ఆగస్టు 10:—

దక్షిణ ఆఫ్రికాయందలి భారతీయులు అనేకవిషయములలో భారతదేశమునందలి భారతీయులకంటె సుఖవంతముగా నున్నారని దక్షిణ ఆఫ్రికా ప్రధాని జనరల్ స్మట్సుగారు ఇంపీరియల్ ఇండియన్ సిటిజన్ షిప్పు అసోసియేషను అధ్యక్షుడు శ్రీ సర్ పురుషోత్తమదాసు తాకూరుదాసుగారికి వ్రాయుచున్నారు.

జూలై 21-వ తారీఖున జనరల్ స్మట్సుగారు తన బ్రాడ్ కాస్టు ఉపన్యాసములో సర్వచించిన సాంఘిక సమానత్వము, న్యాయమును పురస్కరించుకొని, ఈ గొప్ప ఆశయములను యూనియను ప్రభుత్వమువారు ఆచరణలోనుంచి చూడవలెనని సర్ పురుషోత్తమదాసు తాకూరుగారు ఆగస్టు 1-వ తారీఖున స్మట్సుగారికి కేబిలు పంపియుండిరి. దీనికి ప్రత్యుత్తరముగా స్మట్సుగారి అంతరంగిక కార్యదర్శి వద్దనుండి ఈ క్రింద కేబిలు వచ్చినది:—

"మీరు దయతో పంపిన లేఖకి ప్రధాని చాల సంతోషించినాడు. భారతీయుల స్థితిగతులను అభివృద్ధిపరుచుటకుగాను అన్నివిధముల చర్యలు గైకొనగోరుచునే యున్నవి. ఏదియెట్లున్నను యిచ్చటి భారతీయుల స్థితి భారతదేశమునందలి భారతీయులకంటె అనేకవిషయములలో యెక్కువ సుఖవంతముగా నున్నదనుట సత్యము. దక్షిణ ఆఫ్రికా ప్రజలకు మీ బాధ్యతలను మరచి యుండుదనుటకు రుజువు నిదర్శనము. భారతమాతకు అభివృద్ధి చేయుటగాక యని కోరుచున్నాను." (అ. ప్రె)

శ్రీ జె. పి. వర్మగారి పక్షాన హిందూమహాసభ కార్యదర్శిగా సభవారు నాగపూరు వారిని శ్రీ వి. జి. దేశపాండేగారిని నియమించిరి. హిందూ రామసేవ కార్యదర్శిగానూడ దేశపాండేగారే నియమింపబడిరి. (అ. ప్రె)

రాజాజీ తప్పుత్రోవలో పడెను

గాంధిమహాత్ముని దృఢనిశ్చయం

అనుచరులకు సలహా

బొంబాయి, ఆగస్టు 11:—

"దౌర్జన్యములో సంపూర్ణమగు నమ్మకము కలవారును, రాజాజీ మున్నగువారు అనుసరించిన మార్గము తప్పని నమ్మువారును నిరాయుధపరీక్షను దాటవలసియున్నది. నా యభిప్రాయమును నేను వీలైనంత స్పష్టమగుభాషలో ప్రకటించితిని. రాజాజీ మార్గము తప్పిపోయెనని నేను నమ్ముచున్నాను. నేను మార్గముతిప్పితి నని ఆయన నమ్ముచున్నాడు. ఎవరు చెప్పినది సత్యమైనదో కాలమే నిర్ణయింపగలదు" అని నేటి హరిజనపత్రికలో మహాత్ముడు వ్రాయుచున్నాడు. "అహింసకు పరీక్షాసమయము" అను శీర్షిక క్రింద మహాత్ముడీవ్యాసము వ్రాయుచున్నాడు.

ఆయన యిట్లు చెప్పుచున్నాడు:— నా వైఖరియే సరియైనదని నేను దృఢముగా నమ్ముచుండుటచేత, నాతో నేకీభవించువారిని కాంగ్రెసు వదలి రావలసినదని నేను కోరియుంటిని. ఇట్లనుటవలన వెంటనే వారు కాంగ్రెసును వదలిపెట్టి రావలెనని అర్థముకాదు. నేను తారీఖు నిర్ణయించినప్పుడు వారు వచ్చివేయ సిద్ధముగా నున్నజాలును. ఇట్టి పనిజరుగులోపల కొన్ని విషయములను మనము నిశ్చయము చేసికొనవలెను. వారు కాంగ్రెసునందలి వచ్చులవలన తమతోడి కాంగ్రెసువాదులకు కష్టము కలగరాదు. నా చర్యయందు వారికి గౌరవము నమ్మకము లేనిచో నేను ఓర్పుతో వారికి నచ్చజెప్పి ఇట్టి చర్య గైకొనుట కాంగ్రెసునకే మేలని వారికి నమ్మకము కలుగజేయవలెను. దౌర్జన్య రాహిత్యము వలన విదేశయాత్రలనుండి మన దేశమును రక్షించగలమనుచో నంతకంటె ఉత్తమమైనది వేరేమియు నుండదని వారును, మనమును తలచుచున్నామనుట! కాపురుషులు హింసామార్గము వలని ప్రయోజనమును బుద్ధిపూర్వకముగా తమ జీవితములను దిని దాటుచువారు కొందరుండుట సంభావ్యము." (యం. ప్రె)

Printed & Published by S. Sambha Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.